
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 16 జనవరి 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:190

## మరో ఇద్దరికి స్పీకర్ క్లీన్ చిట్

### పోచారం శ్రీనివాస్ రెడ్డి , కాలె యాదయ్య బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, జనవరి 15,తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి , చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వీరు పార్టీ మారినట్లుగా సరైన ఆధారాలు సమర్పించడంలో ఫిర్యాదుదారులు విఫలమయ్యారని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. వారు కేవలం ముఖ్యమంత్రిని నియోజకవర్గ అభివృద్ధి పనుల నిమిత్తం కలిశారని, సాంకేతికంగా వారు ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ సభ్యులుగానే ఉన్నారని స్పీకర్ స్పష్టం చేశారు.ఇదే తరహాలో గత నెలలో స్పీకర్ మరో ఐదుగురు ఎమ్మెల్యేల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. అరికెపూడి గాంధీ, తెల్లం వెంకటరావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి లపై ఉన్న అనర్హత పిటిషన్లను కూడా స్పీకర్ కొట్టివేశారు. ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బలమైన సాక్ష్యాధారాలు లేవని, వారు అధికారికంగా పార్టీ కండువా కప్పుకున్నట్లు లేదా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్నట్లు రుజువులు లేవని స్పీకర్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు అందగా, ఇప్పటివరకు ఏడుగురికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, సంజయ్ లపై స్పీకర్ నిర్ణయం రావాల్సి ఉంది. వీరిలో దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన కేసుపై ప్రత్యేకంగా విచారణ జరుగుతోంది. వీరి ముగ్గురి విషయంలో విచారణ ఇంకా కొనసాగుతోందని, త్వరలోనే తుది తీర్పు వెలువడే అవకాశం ఉందని అసెంబ్లీ వర్గాలు వెల్లడించాయి. స్పీకర్ వరుసగా ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయకుండా పిటిషన్లను కొట్టివేయడంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఈ నిర్ణయాలు వెలువరించగా, ఇప్పుడు ఈ తీర్పులను సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించాలని బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ముఖ్యంగా పార్టీ కండువాలు కప్పుకున్న దృశ్యాలు ఉన్నప్పటికీ ఆధారాలు లేవనడంపై వారు న్యాయపోరాటానికి సిద్ధం కావాలని నిర్ణయించారు.

## భారత సైన్యానికి సహకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వానికి, భారత ఆర్మీకి మధ్యన వివిధ సమస్యలు నిరంతర చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ అంశాలకు సంబంధించి పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఆర్మీ తరఫున ప్రత్యేకంగా అధికారులను నియమించాలని కోరారు.

హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి అధ్యక్షతన "సివిల్ మిలిటరీ లైజన్ కాన్ఫరెన్స్" జరిగింది. భారత సైన్యం, తెలంగాణ ప్రభుత్వం మధ్య పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, ఇతర పరిపాలనా సమస్యల సత్వర పరిష్కారంపై ఈ సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , తెలంగాణ - ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (TASA) మేజర్ జనరల్ అజయ్ మిశ్రా , తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వం, ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వం తరఫున పలు విజ్ఞప్తులను ముఖ్యమంత్రి సమావేశంలో ఆర్మీ ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు. సదరన్ కమాండ్ సెంటర్ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌కు మార్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఒక్కో రాష్ట్రంలో 2 నుంచి 4 సైనిక్ స్కూళ్లను మంజూరు చేశారన్న విషయం ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేస్తూ గడిచిన పదేళ్లలో తెలంగాణలో ఒక్క సైనిక్ స్కూల్ కూడా మంజూరు చేయలేదని చెప్పారు. తెలంగాణలో తక్షణం సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు.

దేశ భద్రతకు సంబంధించిన అన్ని అంశాల్లో కేంద్రానికి, భారత సైన్యానికి సహకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే వికారాబాద్ దామగుండం వద్ద లో-ఫ్రీక్వెన్సీ వీఎల్ఎఫ్ (VLF) నేవీ రాడార్ స్టేషన్‌కు 3 వేల ఎకరాలు కేటాయించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం మంత్రి గడ్డం వివేకానంద

వార్తా 2 లో

## 20న బాధ్యతలు స్వీకరించనున్న నితిన్ నబీన్

న్యూఢిల్లీ, జనవరి 15, (న్యూస్ పల్స్)బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బిహార్‌కు చెందిన యువ నేత, మాజీ మంత్రి నితిన్ నబీన్ ఎంపిక కావడం భారత రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా ద్వయం ఈ అనూహ్య నిర్ణయం వెనుక లోతైన రాజకీయ వ్యూహాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మోదీ-షా ద్వయం పార్టీలో తరం మార్పు తీసుకురావాలని బలంగా నిశ్చయించుకున్నారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ గతంలో భారతీయ జనతా యువ మోర్చా లో క్రియాశీలకంగా పనిచేశారు. జేపీ నడ్డా తర్వాత ఒక యువ నాయకుడికి బాధ్యతలు అప్పగించడం ద్వారా, రాబోయే రెండు దశాబ్దాల కాలానికి పార్టీని నడిపించే కొత్త తరం నేతలను సిద్ధం చేయాలనేది హైకమాండ్ ఆలోచన.బీహార్ రాష్ట్రానికి చెందిన నాయకుడికి జాతీయ పగ్గాలు ఇవ్వడం అత్యంత కీలకమైన వ్యూహం. బిహార్‌లో బలమైన కాయస్థ సామాజిక వర్గానికి చెందిన నబీన్‌ను ఎంపిక చేయడం ద్వారా అటు సామాజిక సమీకరణాలను, ఇటు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయాలని బీజేపీ భావిస్తోంది. బిహార్‌లో నితీష్ కుమార్‌తో పొత్తులో ఉన్నప్పటికీ, భవిష్యత్తులో సొంతంగా ఎదిగేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. నితిన్ నబీన్ కేవలం ఎమ్మెల్యేగానే కాకుండా, పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో దిట్టగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించి, అక్కడ బీజేపీని విజయతీరాలకు చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర మోదీ, షాల దృష్టిని ఆకర్షించింది. క్షేత్రస్థాయి కార్యకర్తలతో మమేకమవ్వడం, వివాదరహితంగా ఉండటం ఆయనకు అదనపు బలాలు.బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అభిప్రాయం కీలకం. నితిన్ నబీన్ చిన్నప్పటి నుంచే సంఘ్ భావజాలంతో పెరిగిన వారు. ఆయన తండ్రి నవీన్ కిషోర్ సిన్హా కూడా జనసంఘ్ కాలం నుండి పార్టీకి విధేయుడిగా ఉన్నారు. ఈ క్రమంలో ఆర్ఎస్ఎస్ పెద్దల ఆశీస్సులు కూడా నబీన్‌కు లభించడంతో ఆయన ఎంపిక సులువైంది.నితిన్ నబీన్ ఈ నెల 20న అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కొత్త నాయకత్వంలో బీజేపీ రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలను ఎలా ఎదుర్కోబోతుందో చూడాలి.

### మంచుకొండ ఎత్తిపోతల పథకం,33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మంప్రజాబలం ప్రతినిధి** మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గురువారం మంచుకొండ ఎత్తిపోతల పథకం,33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ దశాబ్దాల సాగునీటి కల సాకారం చేస్తూ కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. వేపకుంట్ల వెంకటాయ పాలెం డీప్ కట్ వద్ద సాగర్ ఎడమ కాలువ పై లిఫ్ట్ పంపు హౌస్ ఏర్పాటు చేస్తాం. తొమ్మిది కిలో మీటర్ల పైప్ లైన్ ద్వారా మంచుకొండ డెలివరీ సిస్టర్న్ కు కృష్ణా జలాలు వస్తాయి. అక్కడ నుంచి గ్రావిటీ ద్వారా 36 చెరువులకు పైప్ లైన్ ద్వారా కృష్ణా జలాలు సరఫరా చేస్తామని అన్నారు.

## కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో సంక్రాంతి వేడుకలు





మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో, కుటుంబ సభ్యుల నడుమ సంక్రాంతి వేడుకలు జరిగాయి. రంగు రంగుల ముగ్గుల రంగవల్లులు, సంక్రాంతి పండుగకు ప్రతీకగా నిలిచే పలు రకాల అలంకరణలతో, ఎర్రవెల్లి నివాసం లో సంక్రాంతి శోభ వెల్లివిరిసింది.గురువారం తన శ్రీమతి, పిల్లలతో ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తన తల్లిదండ్రులు కల్వకుంట్ల శోభమ్మ చంద్ర శేఖర్ రావు గార్ల శుభాశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ శ్రీమతి శైలిమ, కుమారుడు హిమాన్షు, మనుమరాలు అలేఖ్య., కేసీఆర్ గారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కుమారుడు, కోడలు, మనుమడు, మనుమరాలిని మనస్ఫూర్తిగా దీవించిన కేసీఆర్ దంపతులు, వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాబలం

16 జనవరి 2026 శుక్రవారం

# చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

## మంత్రి గడ్డం వివేకానంద







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 15 :** చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అతి తక్కువ కాలంలో నియోజకవర్గంలోని అంతర్గత రహదారులు,మురుగు కాలువల అభివృద్ధి చేపట్టడంతో పాటు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు పథకం ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పేద ప్రజలను గుర్తించి రేషన్ కార్డులు అందించడం జరిగిందని, ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రతి నెల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల నగర అభివృద్ధి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, వీటితో పాటు 25 కోట్ల రూపాయల టిఎఫ్ఐడిసి,డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు లో 1 కోటి 47 లక్షల రూపాయలు, 14వ వార్డులో 98 లక్షల రూపాయలు,7వ వార్డులో 1 కోటి 63 లక్షల రూపాయలు, 15వ వార్డులో 69 లక్షల రూపాయలు, 16వ వార్డులో 62 లక్షల రూపాయలు,17వ వార్డులో 61 లక్షల రూపాయలు, 12వ వార్డులో 68 లక్షల రూపాయలు, 13వ వార్డులో 1 కోటి 40 లక్షల రూపాయలు, 5వ వార్డులో 1 కోటి 31 లక్షల రూపాయలు, 4వ వార్డులో 43 లక్షల రూపాయలు, 18వ వార్డులో 27 లక్షల రూపాయలు,9వ వార్డులో 20 లక్షల రూపాయలు, 11వ వార్డులో 83 లక్షల రూపాయలు,10వ వార్డులో 42 లక్షల రూపాయలు, 3వ వార్డులో 29 లక్షల రూపాయలు, 2వ వార్డులో 38 లక్షల రూపాయలు,1వ వార్డులో 28 లక్షల రూపాయలు,8వ వార్డులో 51 లక్షల రూపాయలతో అంతర్గత రహదారులు,మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిషేధం వెర్సస్ సంప్రదాయం..

సంక్రాంతి అనగానే ముగ్గులు, గాలిపటాలతో పాటు తెలుగు నేలపై, ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో వినిపించే మరో పేరు 'కోడి పందాలు'. చట్టపరమైన ఆంక్షలు, నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ ఏటా సంక్రాంతి మూడు రోజులు పల్లెల్లో ఈ పందాల జోరు తగ్గదు. ఇవి పందాలే కాదు, దీని వెనుక వేల ఏళ్ల వీర చరిత్ర, సాంస్కృతిక నేపథ్యం దాగి ఉంది.కోడి పందాల నిర్వహణ అనేది ప్రాచీన కాలంలో సైనిక శిక్షణలో భాగంగా ఉండేది. పందెం కోడి తన ప్రత్యర్థిపై దాడి చేసే తీరును బట్టి సైనికుల్లో పౌరుషాన్ని, యుద్ధ తంత్రాలను పెంపొందించడానికి రాజులు వీటిని ప్రోత్సహించేవారు. శాతవాహనులు, కాకతీయుల కాలంలోనూ ఈ క్రీడకు విశేష ఆదరణ ఉండేదని చరిత్ర చెబుతోంది.తెలుగు చరిత్రలో నిలిచిపోయిన 'పల్నాటి యుద్ధం' వెనుక కోడి పందమే ప్రధాన కారణంగా నిలిచింది. పల్నాటి వీర చరిత్ర ప్రకారం.. నాగమ్మ, బ్రహ్మనాయుడు మధ్య జరిగిన అధికార పోరులో కోడి పందమే కీలకం. ఆ పందెంలో ఓడిపోవడం వల్లే బ్రహ్మనాయుడు వనవాసానికి వెళ్లాల్సి వచ్చింది. అంటే ఒకనాడు రాజ్యాల భవిష్యత్తును నిర్ణయించే స్థాయి ఈ క్రీడకు ఉండేది.

పందెంలో పాల్గొనే కోళ్లను పెంచడం ఒక పెద్ద విద్య. దీని కోసం ప్రత్యేకంగా 'కుక్కుట శాస్త్రం' కూడా ఉంది. వాతావరణం, తిథి, నక్షత్రాలను బట్టి ఏ రంగు కోడి గెలుస్తుందో పందెం రాయుళ్లు అంచనా వేస్తారు.కాకి, నెమలి, డేగ, పర్ల, సేతువ, అబ్రాస్ వంటి జాతుల కోళ్లకు ఏడాది పొడవునా బాదం, పిస్తా వంటి ప్రత్యేక ఆహారం, శిక్షణ ఇచ్చి సిద్ధం చేస్తారు.సంక్రాంతి సమయంలో ఈ పందాల ద్వారా కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది. కేవలం స్థానికులే కాకుండా, విదేశాల్లో స్థిరపడిన వారు కూడా ఈ 'వీర క్రీడ'ను చూడటానికి గ్రామాలకు తరలివస్తుంటారు. ఇది ఒక సామాజిక సంప్రదాయంగా మారిపోయింది. చరిత్రలో కోడి పందాల కోసం 'కుక్కుట శాస్త్రం' అనే పంచాంగం ఉండేది. పూర్వం ఆంధ్ర క్షత్రియులు సంక్రాంతి రోజుల్లో తమ పౌరుషానికి ప్రతీకగా ఈ శాస్త్రాన్ని ఆచరిస్తూ కోడి పందాలను నిర్వహించేవారు. జ్యోతిష్య శాస్త్రం ఆధారంగా రూపొందించిన ఈ శాస్త్రం, ఏ సమయంలో ఏ జాతి పుంజును బరిలోకి దింపితే గెలుస్తుందో గణాంకాలు వేస్తుంది. కోడి యజమాని పేరులోని అక్షరాలు, తిథుల ఆధారంగా కూడా గెలుపోటములు ఆధారపడి ఉంటాయని ఇది చెబుతుంది.మూగజీవాల హింసను నిరోధించడానికి న్యాయస్థానాలు కోడి పందాలపై నిషేధం విధించాయి. కత్తులు కట్టకుండా పందాలు నిర్వహించాలని నిబంధనలు ఉన్నా, పంతాలకు పోయి చాలా చోట్ల వీటిని అతిక్రమించడం కనిపిస్తుంది. కోడిపందేలంటే సంక్రాంతి ముందు ఎవరికి వారు, తాము పెంచుకుంటోన్న కోడిపుంజులను తీసుకుని ఓ చోట చేరి, పుంజుల సామర్థ్యాన్ని అంచనా వేసుకుని పందేలు వేసుకునేవారు.కానీ ఇప్పుడు కోడిపందేలు అంటే కేవలం పుంజుల సమరంతోనే ఆగడంలేదు. వాటిపై సాగే పందేలు కూడా భారీ మొత్తాలకు చేరాయి.ఒక్కో కోడిపుంజు మీద ఐదు నుంచి పదిలక్షల రూపాయల వరకు పందేలు కాసే పరిస్థితి రావడంతో పుంజుల ఎంపిక కీలకంగా మారింది.అందుకు అనుగుణంగా నాణ్యమైన పుంజులను పెంచడమే వృత్తిగా మలచుకుంటున్నారు కొందరు.నాణ్యమైన కోడిపుంజులను ఎంచుకుని, వాటికి తగిన పెట్టలను కూడా సిద్ధం చేసి, మరింత సమర్థవంతమైన పుంజులను తయారుచేసే ప్రక్రియ ఓ కుటీర పరిశ్రమగా మారుతోంది.ఉభయ గోదావరి జిల్లాల్లో పదుల సంఖ్యలో కోడిపుంజుల పెంపకం కేంద్రాలు పుట్టుకొచ్చాయి. ఒక్కో చోట వందలాది కోడి పుంజులు సిద్ధమవుతున్నాయి.సంక్రాంతి సందర్భంగా ఈసారి పెద్ద సంఖ్యలో కోడిపుంజుల అవసరం ఉంటుందన్న అంచనాతో, కోడిపుంజులను సిద్ధం చేస్తున్నారు.కోడిపుంజుల పెంపకం ఇప్పుడు ఉపాధి మార్గంగా మారడంతో అనేక మంది విద్యావంతులు కూడా తమ ఉద్యోగాలకు స్వస్తి చెప్పి రంగంలో దిగుతున్నారు.మరింత మెరుగైన కోడిపుంజులను సిద్ధం చేసే మార్గాలను అన్వేషిస్తున్నారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కోడిపుంజుల సామర్థ్యాన్ని తెలుసుకుని, వాటిని దిగుమతి చేసుకునే యత్నం జరుగుతోంది.గతంలో కూడా సైప్రస్, మంగోలియా వంటి దేశాల నుంచి కొన్ని జాతులను దిగుమతి చేసుకున్నారు.ప్రస్తుతం లాటిన్ అమెరికాలోని పెరూ జాతి కోళ్లకు మంచి డిమాండ్ ఉండడంతో వాటికే ప్రాధాన్యతనిస్తున్నారు.పెరూ నుంచి దిగుమతి చేసుకున్న పుంజులను బ్రీడ్‌గా మార్చుకుని, వాటి నుంచి మరిన్ని పుంజులను తయారు చేసే ప్రక్రియ జరుగుతోంది.అయితే, కోడి పందేలకు ఉన్న ఆదరణ సంగతి అటుంచితే, నిర్వహణపై పలు అభ్యంతరాలు ఉన్నాయి. కోడిపందేల కారణంగా పెద్ద మొత్తంలో జూదాలకు ఆస్కారం ఏర్పడుతుందన్న విమర్శలున్నాయి.అంతేకాకుండా కత్తులు కట్టి కోళ్లను బరిలో దింపడం వల్ల జీవహింస జరుగుతుందన్న వాదన కూడా ఉంది.ఆ అభ్యంతరాల నేపథ్యంలో పలు సందర్భాల్లో పోలీసులు కోడిపందాలను అడ్డుకుని, నిర్వాహకులపై కేసులు కూడా నమోదు చేస్తుంటారు.అయితే సంక్రాంతి సందర్భంగా సంప్రదాయ క్రీడగా కోడిపందాలకు అనుమతి ఇవ్వాలన్న డిమాండ్ ఓ వర్గం నుంచి వినిపిస్తోంది.దీనిపై గతంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లి, కోళ్లకు కత్తులు కట్టకుండా పందేలు నిర్వహించుకోవడానికి అనుమతి కూడా తెచ్చుకున్న సందర్భం కూడా ఉంది.ఆ క్రమంలో పెరూ నుంచి వచ్చిన తొలితరం కోళ్లతో పోలిస్తే మూడు, నాలుగు తరాల కోళు మరింత సమర్థవంతంగా కనిపిస్తున్నాయని నిర్వాహకులు అంటున్నారు.సంప్రదాయాన్ని గౌరవిస్తూనే, జీవహింస లేకుండా పండుగను ఆస్వాదించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని సామాజిక వేత్తలు సూచిస్తున్నారు.

# ఘనంగా సాగుతున్న నాగోబా జాతర

**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అదిలాబాద్, జనవరి 15, అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయానికి మెస్రం వంశీయులు చేరుకున్నారు. ఈనెల 7న హస్తలమడుగు వద్ద పవిత్ర గంగాజలాన్ని సేకరించిన మెస్రం వంశీయులు కేస్లాపూర్ తిరిగి వచ్చిన తర్వాత మర్రి చెట్టుపై భద్రతపరిచారు. అనంతరం ఇంద్రాదేవి ఆలయంలో పూజలు నిర్వహించారు.

నాగోబా అభిషేకం కోసం పవిత్ర గంగాజలం సేకరణకు గత నెల 30న కేస్లాపూర్ నుంచి పాదయాత్రగా బయలుదేరి ఈ నెల 7న గోదావరిలోని హస్తలమడుగులో పవిత్ర గంగాజలం సేకరించి తిరుగు ప్రయాణంలో పిల్లా పాపలతో కుటుంబ సమేతంగా బయలుదేరి వచ్చారు. అందరు క్షేమంగా పాదయాత్ర చేసి పవిత్ర గంగాజలంతో తిరిగి వచ్చారు. ఇంద్రమ్మ నీ ఆశీస్సులు ఇంకా ఉండాలనీ మొక్కులు చెల్లించి మహాపూజ చేశారు. మహిళలు తమ సాంప్రదాయ రీతిలో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఆపై అందరు సహా పంక్తి భోజనాలు చేసి తమ ఎడ్లబండ్లపై కేస్లాపూర్ కు తిరుగు ప్రయాణమయ్యారు. సాయంకాలం వేళ కేస్లాపూర్ లోని మర్రిచెట్ల వద్దకు చేరుకున్నారు. ఇంకా మూడు రోజుల పాటు వివిధ ప్రాంతాల నుంచి మెస్రం వంశీయులు తరలి రానున్నారు. మర్రిచెట్ల వద్దకు చేరుకున్న మెస్రం వంశీయులు నేటి నుంచి తమ సాంప్రదాయ పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఈ నెల 18న అర్ధరాత్రి నాగోబాకు పవిత్ర గంగాజలంతో అభిషేకం చేసి మహాపూజ చేయనున్నారు. అనంతరం నాగోబా జాతర ప్రారంభం కానుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు పక్క రాష్ట్రాలైనా మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఆదివాసీలు నాగోబా జాతర తరలివస్తారు. ఆదిశేషుడు నాగోబా కు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా సందడి చేస్తూ వారం రోజుల పాటు నాగోబా జాతరలో సాంప్రదాయ పూజ కార్యక్రమాల్లో పాల్గొంటకేస్లాపూర్ నాగోబా జాతరకు వెళ్ళే మెస్రం వంశీయులు ముందుగా ఇంద్రవెల్లిలోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకొని పూజలు చేసి కేస్లాపూర్ కు వెళ్లడం అనవాయితీ. అయితే ఇంద్రాదేవి ఆలయానికి వేల సంఖ్యలో తరలి వచ్చే భక్తులు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి సహపంక్తి భోజనాలు చేస్తుంటారు. అయితే ఈ ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడింది. ఆలయ పరిసర ప్రాంతంలో ఒకేఒక చేతిపంపు ఉంది. ఒకే ఒక్క చేతి పంపు ఉన్న పక్కనే మురికి కాలువ ఉండడం వల్ల దుర్వాసనతో పాటు అక్కడ సరిపడ నీళ్లు దొరకడం లేదు. దీంతో భక్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్ద ఎత్తున తరలి వచ్చే ఆదివాసీలకు అక్కడ వసతులు సౌకర్యాలు లేవు.తాగునీటి సమస్య అధికంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామనీ పలువురు జీఎజూ దేశంతో తమ గోడును వెల్లడించారు. ప్రభుత్వం తమకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఓ నీటి ట్యాంకును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా పక్కనే ఓ బావి ఉండేది ప్రస్తుతం బావి పాడవడంతో ఆ నీళ్ళు ఎవరు వాడటంలేదు. ఆలయానికి పక్కనే ఓ చేతిపంపు ఉంది.

అది కూడా సరిగ్గా పనిచేయడం లేదని, పక్కనే మురికి కాలువ ఉండడం వల్ల దుర్గంధంతో కూరుకుపోయి ఉందని, దుర్వాసన వస్తోందని, అదికూడ చేతితో కొట్టడం గంటలు వేచి చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆలయ ప్రాంగణంలో చెత్త చెదారం లేకుండా శానిటేషన్ వర్క్.. బ్లీచింగ్ వేస్తూ శుభ్రంగా ఉంచేలా కూడా చూడాలని స్థానిక ఐటిడిఏ పిఓ ఆదివాసీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 15 :** జిల్లాలోని గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలోని సాగు భూములలో చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.గురువారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని తానిమడుగు వద్ద గల గూడెం ఎత్తిపోతల పథకం నుండి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కలెక్టర్ కూమార్ దీపక్,నీటిపారుదల శాఖ,ఇతర అధికారులతో కలిసి సాగునీటి పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ…నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గూడెం ఎత్తిపోతల పథకం నుండి సాగు భూముల చివరి ఆయకట్టు వరకు పంట సాగుకు అవసరమైన నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు.రైతులకు అవసరం అయిన నీటిని ప్రణాళిక బద్ధంగా విడుదల చేయడం జరుగుతుందని,ఈ నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం సాగు సకాలంలో ప్రారంభించాలని, ఆలస్యంగా సాగు చేయడం వలన ఇబ్బందులు ఎదురవుతాయని, సాగుకు అవసరమైన నీటిని సకాలంలో అందిస్తామని తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టులో 20 టి ఎం సి ల నీరు ఉందని, కార్యచరణ ప్రకారం సాగునీరు, త్రాగునీటికి వినియోగించడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ…మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో పంట సాగుకు అవసరమైన సాగునీటిని పూర్తి స్థాయిలో చివరి ఆయకట్టు వరకు అందించేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు.ఇందులో భాగంగా పైప్ లైన్ల మరమ్మత్తులను చేపట్టి పనులు పూర్తి చేసి సాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్‌లో బీజేపీ గెలవగలదా







పాత ఏడాది చివరి ఘడియల్లోనూ కొత్త ఏడాది ఆగమిస్తున్న వేళ చాలా మంది రాజకీయనాయకులు తమ కుటుంబసభ్యులతో ఉల్లాసంగా గడపాలని భావిస్తారు. కేంద్ర ంమంత్రి అమిత్ షా భిన్నమైన వ్యక్తి. ఆయన తరహాయే వేరు. డిసెంబర్ 31న ఆయన పశ్చిమబెంగాల్‌లో ఉన్నారు. మరో రెండు నెలల్లో రానున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు తమ పార్టీ నేతలను ఆయన సమాయత్తం చేశారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల కౌన్సిలర్లు, పార్టీలో కీలక పదవుల్లో ఉన్నవారితో ఆయన సమాలోచనలు జరిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల మ్యాప్ లను ప్రదర్శించి, 294 స్థానాలకు గాను 162 స్థానాల్లో పార్టీ గెలిచే అవకాశాలున్నాయని, 49 స్థానాల్లో రా రీ పోరాడవలసి ఉంటుందని, 83 స్థానాల్లో బలహీనంగా ఉన్నామని వెల్లడించారు. పోలింగ్ బూత్‌ల వారీ వివరాలు, జిల్లా నివేదికలు, గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా సమీక్షలు నిర్వహించారు. రా(ష్టాన్ని ఐదు జోన్లుగా విభజించి, ఏఏ జోన్లలో ఏ స్థాయిలో ప్రచారం నిర్వహించాలో సూచించారు. కేంద్ర ం మంత్రి పర్యటనతో ఈ జనవరి 17, 18 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్ పర్యటనకు రంగం సిద్ధమయింది. రెండు రోజులు సుడిగాలి పర్యటన జరిపే మోదీ జనవరి 18న హౌరాలో భారీ ర్యాలీనుద్దేశించి ప్రసంగించనున్నారు.

బిహార్ ఎన్నికల తర్వాత మోదీ, అమిత్ షా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న ఎన్నికలు పశ్చిమబెంగాల్‌వే, సందేహం లేదు. ప్రతి ఎన్నికనూ జీవన్మరణ సమస్యగా తీసుకునే ఈ నేతలు బెంగాల్‌లో ఈసారి సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధపడుతున్నారు. బెంగాల్ ఎన్నికలు సాధారణమైనవి కావని వారికి తెలుసు. తమిళనాడు, కేరళలో బలం పుంజుకోవడం, అస్సాం, పుదుచ్చేరిలో ఉన్న ప్రభుత్వాలను కాపాడుకోవడం కంటే పశ్చిమబెంగాల్‌లో అధికారాన్ని తృణమూల్ కాంగ్రెస్ నుంచి హస్తగతం చేసుకోవడమే చాలా చాలా ముఖ్యం. గత 14 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మమతా బెనర్జీని గద్దెదించడమే ధ్యేయంగా బీజేపీ పావులు కదుపుతోంది. అక్కడ వామపక్షలకు కానీ, కాంగ్రెస్‌కు కానీ కాషాయ పార్టీ ధాటిని సమర్థంగా ఎదుర్కొనే శక్తి లేదు. ఒక్క మమతా బెనర్జీని దెబ్బతీస్తే బెంగాల్‌లో తమకు తిరుగులేదని బీజేపీ నేతలు భావిస్తున్నారు. గత 14 ఏళ్లలో బెంగాల్‌లో క్ష్మలపై జరిగిన అత్యాచారాలు, అవినీతి, ఇతర అక్రమాల చిట్టా విప్పడం, ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకోవడం, పెద్ద ఎత్తున బంగ్లాదేశ్ చొరబాటుదారులను అనుమతించి ఓటర్ల జాబితాలో చేర్పించారని ఆరోపించడం... ఇత్యాది ఆయుధాలు బీజేపీ వద్ద ఎన్నో ఉన్నాయి. సరిపోతాయా? బెంగాల్‌లో మమతా బెనర్జీ అనే బెబ్బులిని బంధించేందుకు ఇవేవీ సరిపోవని మోదీ, షాకు తెలియనిది కాదు.

మోదీ వర్సెస్ దీదీగా సాగుతున్న ఈ ఎన్నికలు ప్రధానంగా బీజేపీ, దాని వ్యతిరేక శక్తుల మధ్య జరుగుతున్నాయి. మోదీ–షా ఆకర్షణ పూర్తిగా పనిచేయని రా(ష్టాల్లో బెంగాల్ ప్రధానమైనది. స్వాతంత్రం వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలు కాంగ్రెస్‌ను, ఆ తర్వాత దాదాపు మూడున్నర దశాబ్దాలు వామపలను ఆదరించిన బెంగాల్ ప్రజలు, తృణమూల్ కాంగ్రెస్‌ను ఆదరించారే కాని బీజేపీని దరి చేర్చుకునేందుకు అంత ఉత్సుకత ప్రదర్శించలేదు. నిజానికి పశ్చిమబెంగాల్‌లో వామపల ధాటిని ఎదుర్కొని ఎర్రసేనతో ఉగ్రంగా తలపడి, అనేక హింసాత్మక దాడులను ఎదుర్కొన్న మమతా బెనర్జీని కాంగ్రెస్ దరిచేర్చుకోలేకపోయింది. ఆమె పార్టీని మిత్రపక్షంగా బీజేపీ కాపాడుకోలేకపోయింది. పీవీ నరసింహారావు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న మమతా బెనర్జీ 1997లోనే స్వంత పార్టీని ఏర్పాటు చేశారు. వాజపేయి ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత మన్మోహన్ ప్రభుత్వంలోనూ రైల్వే మంత్రిగా ఉన్నారు. తొలుత లోక్ సభ ఎన్నికల్లో, తర్వాత స్థానిక ఎన్నికల్లో వామపలను ఊడ్చివేసిన మమత 2011 అసెంబ్లీ ఎన్నికల్లో 34 ఏళ్లుగా ఉన్న లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని గద్దెదించి చరిత్ర సృష్టించారు. సాదాసీదా ముతక చీర, స్లిప్పర్లు ధరించి ప్రజల మధ్య సామాన్యురాలిగా సంచరించే మమతా బెనర్జీని గద్దెదించేందుకు బీజేపీ ఇవాళ సామ, దాన, భేద దండోపాయాలను ప్రయోగిస్తోంది.

2014లో కేంద్రంలో నరేంద్రమోదీ హిందూ హృదయ స(మ్రాట్‌గా అడుగు పెట్టిన తర్వాతే పశ్చిమబెంగాల్‌లో ప్రవేశించేందుకు బీజేపీ సాహసంతో అడుగులు ముందుకు వేసింది. వామపల, కాంగ్రెస్ ఓటు బ్యాంకు క్రమంగా పడిపోవడం, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుండడం ఇందుకు తోడ్పడుతోంది. బెంగాల్‌లో ముస్లింలు 30 శాతం పైగా ఉండడం, బీజేపీ కేంద్రీకృత ఎన్నికల యంత్రాంగం వ్యూహాత్మకంగా మమతా బెనర్జీని హిందూ వ్యతిరేకశక్తిగా చిత్రించడం, స్థానిక నాయకులను ప్రోత్సహించడం వల్ల ఆ పార్టీ కొంత బలం పుంజుకుంది. గత పదేళ్లలో ఇతర రా(ష్టాల్లో పొందిన వ్యాప్తితో పోలిస్తే బెంగాల్‌లో బీజేపీ వ్యాప్తి తక్కువే. తనకు ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ పుంజుకుంటోందని తెలిసిన తృణమూల్ భారీ ఎత్తున సంక్షేమ పథకాలను, నగదు బదిలీని చేపట్టింది. బెంగాలీ ఉప జాతీయ వాదాన్ని రెచ్చగొట్టి బీజేపీని స్థానిక సంస్కృతిని వ్యతిరేకించే పార్టీగా చిత్రించింది. రవీంద్రుడు వంటి సాంస్కృతిక చిహ్నాలను ఉపయోగించుకుని హిందూ జాతీయవాదం స్థానిక అస్తిత్వానికి వ్యతిరేకమనే భావన కల్పించేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో బీజేపీ మతతత్వానికి తాను వ్యతిరేకమంటూ దాదాపు 30 శాతం ఉన్న ముస్లిం ఓట్లను సంఘటితం చేసుకోగలిగింది. గ్రామీణ ప్రాంతాల్లో బలమైన కేడర్‌ను నిర్మించుకుని బీజేపీ చొచ్చుకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోంది.

అయినప్పటికీ బెంగాల్‌లో బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది. బెంగాల్‌లో ఆరెస్సెస్ శాఖలూ విస్తరిస్తున్నాయి. అక్కడి హిందూ సాంస్కృతిక వారసత్వాలను ఉపయోగించుకుని, రామకృష్ణ మిషన్ వంటి స్థానిక సంస్థలతో సంబంధాలు పెట్టుకుని బీజేపీ బలోపేతం అవుతోంది. నిజానికి బీజేపీ పూర్వరూపమైన భారతీయ జనసంఘ్ సంస్థాపకుడు, అంతకు ముందు హిందూ మహాసభ ప్రధాన నేతల్లో ఒకరైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బెంగాలీ నాయకుడు అయినప్పటికీ పశ్చిమబెంగాల్‌లో బీజేపీ నిలదొక్కుకోవడం అంత సులభం కావడం లేదు. వామపలు బలంగా ఉండడం వల్ల, రామజన్మభూమి ఉద్యమం తర్వాత కూడా బెంగాల్‌లో హిందూత్వ భావోద్వేగాలను రేకెత్తించలేకపోయిన బీజేపీకి వామపలు, కాంగ్రెస్ బలహీనమైన తర్వాతే మరింత బలపడేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి. వివేకానందుడు, సుభాష్ చంద్రబోస్, బంకించంద్ర ఛటర్జీ వంటి సాంస్కృతిక మూర్తుల పేర్లను ప్రస్తావించడం, వందేమాతరంను స్వంతం చేసుకునే ప్రయత్నం చేయడం, మమతను ముస్లింల అనుకూల, హిందూత్వ వ్యతిరేకశక్తిగా చిత్రించడం వంటి ప్రచారాన్ని బీజేపీ ఉధృతం చేస్తూ వస్తోంది. దీనివల్ల 2019, 2014 లోక్‌సభ ఎన్నికల్లోనూ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో సగటున 40 శాతం ఓట్లను బీజేపీ సాధించుకోగలిగింది.

బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించగలదా? ఆ రాష్ట్ర జనాభాలో 70 శాతంగా ఉన్న హిందువుల్లో 60 శాతం మందికి పైగా తమ వైపు మొగ్గు చూపితేనే బీజేపీ అక్కడ జయపతాక ఎగురవేయగలదు. బీజేపీ హిందూత్వ సిద్ధాంతానికీ, హిందూ మతంలోని వైవిధ్యానికీ మధ్య సాగుతున్న సమరం ఇది. ప్రతి ఒక్కరూ కాళీమాతను పూజించే ఈ ప్రాంతంలో హిందూత్వ ఆధారంగానే పోరాడడం, మమతా బెనర్జీకి వ్యతిరేకంగా హిందువులను సమీకరించడం సాధ్యం కాకపోవచ్చు. స్వయంగా కాళీ భక్తురాలైన మమతా బెనర్జీ గత ఎన్నికల్లో కాళీ మంత్రాలను ఉచ్చరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. ఒవైసీ నేతృత్వంలోని ఎఐఎంఐఎంతో పాటు ఒకటి రెండు చిన్నా చితకా ముస్లిం పార్టీలు ఉన్నప్పటికీ, ముస్లిం ఓట్లు చెప్పుకోదగిన విధంగా చీలిపోయే అవకాశాలు తక్కువే.

ఈ నేపథ్యంలో అమిత్ షా బెంగాల్ వెళ్లి వచ్చిన వారం రోజుల్లోనే కోల్‌కతాలోని ఐ–పాక్ కార్యాలయంపై ఈడీ దాడులు జరపడానికి ప్రాధాన్యం ఉన్నది. గెలిచే స్థానాల్లో సర్వశక్తులు ఒడ్డి పోరాడడం, ఉధృతంగా ప్రచారం చేయడం, పోలింగ్ బూత్ స్థాయి వ్యూహరచన చేయడం ఒక ఎత్తు అయితే, ప్రత్యర్థి బలహీనతలపై దెబ్బకొట్టడం మరో ఎత్తు. ఇటువంటి వ్యవహారాల్లో అమిత్ షాది అందెవేసిన చేయి. ఐదేళ్ల క్రితం జరిగిన ఒక బొగ్గు కుంభకోణంలో వచ్చిన డబ్బులు మనీలాండరింగ్ ద్వారా ఐపాక్ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్‌కు చేరాయన్న అనుమానంతో ఈడీ అధికారులు ఆయన కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ దాడుల పేరుతో తమ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లు బీజేపీ స్వాధీనపరుచుకుంటుందన్న అనుమానంతో మమతా బెనర్జీ మందీ మార్బలంతో, పోలీసు బలగాలతో ఐ–పాక్ కార్యాలయానికి వెళ్లారు. ఈడీ అధికారుల నుంచి ఫైళ్లను, ఎలక్ట్రానిక్ ఆధారాలను లాక్కున్నారు. అమిత్ షాను తీవ్రంగా దూషించారు. 'ఆరోగ్యంగా ఉన్న పులి కంటే గాయపడ్డ పులి ప్రమాదకరం. నాపై దాడి చేస్తున్న కొద్దీ కొత్త ప్రాణం నాలో మేలుకుంటుంది' అని ఆమె ప్రకటించారు. ప్రత్యర్థులను బలహీనం చేసేందుకు ఈడీ, సీబీఐ వంటి శక్తులను ప్రయోగించడం బీజేపీకి కొత్త కాదు కానీ, మమత లాంటి నేతలు వీధి పోరాటాలకు దిగడం ఆ పార్టీ ఊహించిందో లేదో చెప్పలేం. ఎన్నికలకు రెండునెలల ముందే భీకర రణం ప్రారంభమైన బెంగాల్‌లో ఇలాంటి బీభత్స రస ప్రధాన దృశ్యాలు ఎన్ని ఎదురవుతాయో, అవి ఎవరికి ఉపయోగకరమో చెప్పలేం. రాజకీయాలు వీధి పోరాటాలైనప్పుడు ఏ న్యాయస్థానాలైనా ఏమి చేయగలవు?

# సిద్ధ శివ కలహ కర్ణాటకం

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవికై కుమ్ములాటలు జరుగుతున్నాయి. తాను నిర్వహిస్తున్న ఆ ఉన్నత పదవిని నిలుపుకునేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆకాంక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ మధ్య పెరిగిపోతున్న విభేదాల గురించి ఇటీవలి వారాలలో కర్ణాటకలోని వార్తాపత్రికలు అన్నీ పుంఖానుపుంఖాలుగా వార్తలు ప్రచురించాయి. 2023 మేలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు– సిద్ధరామయ్య మొదటి రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తరువాత డి.కె. శివకుమార్ ఆ పదవిలోకి వస్తారని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం చెప్పినట్టు ఉప ముఖ్యమంత్రి అనుయాయులు గట్టిగా గుర్తు చేస్తున్నారు. ఈ వాదనతో సిద్ధరామయ్య మద్దతుదారులు ఏకీభవించడం లేదు. రెండున్నర సంవత్సరాల గడువు ముగిసిపోయింది. అయినా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం మోనంగా ఉండిపోగా బెంగళూరులో ఉదయం ఉపాహార, మధ్యాహ్న భోజన, రాత్రి విందు సమావేశాలు జోరుగా జరుగుతున్నాయి. శాసనసభ్యుల, కుల సంఘాల నాయకుల మద్దతును తమకు అనుకూలంగా కూడగట్టుకునేందుకు ప్రధాన నాయకులు ఇరువురూ ప్రయత్నిస్తున్నారు.

నాయకత్వ వివాదాన్ని దాటి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు మొత్తంగా ఎలా ఉందనే విషయాన్ని నిశితంగా పరిశీలించేందుకు ఈ కాలమ్‌ను ఉద్దేశించాను. గత శాసనసభ ఎన్నికల ముందు నెలల్లో కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తొలుత గుర్తు చేసుకుందాం. అప్పట్లో మీడియాలో అజాన్, హిజాబ్, హలాల్, లవ్ జిహాద్ తదితర అంశాలపై వార్తలే ఎక్కువగా ఉండేవి. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పటిలాగానే ప్రజల్లో మతపరమైన విభేదాలను రెచ్చగొట్టడం ద్వారా అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకునేందుకు ఆరాటపడింది.

తమ పాలన తీరుతెన్నులను ప్రజలు హర్షించడంలేదన్న వాస్తవాన్ని గుర్తించి, ముస్లింల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం ద్వారా హిందువులలో మద్దతును కూడగట్టుకుని ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రయత్నించింది. కర్ణాటక అదృష్టం బాగుండి బీజేపీ వ్యూహం విఫలమయింది. కాంగ్రెస్ మంచి మెజారిటీతో విజయం సాధించింది. సిద్ధరామయ్య ముఖ్యమంత్రి అయ్యారు. మతతత్వ ఉద్రిక్తతలను గణనీయంగా తగ్గించడంలో ఆయన ప్రభుత్వం సఫలమయిది. కర్ణాటక జనాభాలో ముస్లింలు 13 శాతం మేరకు ఉన్నారు. క్రైస్తవులు కూడా చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు. ఈ రెండు మైనారిటీ మత వర్గాల వారు మే 2023 నుంచి, అంతకు ముందు నెలలు, సంవత్సరాలలో కంటే నిశ్చిత భద్రతాభావంతో మనుగడ సాగిస్తున్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

కర్ణాటకలో కాంగ్రెస్‌ను అధికారానికి తీసుకువచ్చిన అంశాల్లో ముఖ్యమైనవి ఐదు హామీలు: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం; గృహిణులకు నగదు బదిలీలు; ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, అదనపు ఆహార ధాన్యాలు; విద్యావంతులు అయిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి. సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ హామీలను ఏ మేరకు నెరవేర్చింది? ఈ విషయమై సాధికారికమైన అధ్యయనాలు జరగలేదు. అయితే ఆ హామీ పథకాలు చెప్పుకోదగిన విధంగా విజయవంతమయ్యాయని, లక్షలాది కుటుంబాలకు సామాజిక భద్రత సమకూరిందని స్వతంత్ర పరిశీలకులు ఘంటాపథంగా సూచిస్తున్నారు. మత సామరస్యం, లక్ష్యిత సంక్షేమం అనేవి సిద్ధరామయ్య ప్రభుత్వ విజయాలు అనడంలో సందేహం లేదు. 31 నెలల కాంగ్రెస్ పాలన సాధించిన మరేవైనా విజయాల గురించి చెప్పడం అసాధ్యం కాకపోయినప్పటికీ, కష్టమే. పరిపాలనా పరమైన ఉదాసీనత, అసమర్థత ముఖ్యంగా రాష్ట్ర రాజధాని బెంగళూరులో కనిపిస్తున్నాయి. అధ్వానమైన రోడ్ల పరిస్థితులు, తరచూ ట్రాఫిక్‌జామ్‌లు నగరవాసులకు నరకాన్ని చవి చూపిస్తున్నాయి. భారత్‌లో ఐటీ విప్లవానికి మారుపేరుగా ఉన్న బెంగళూరు నగరంలో ప్రగతి స్తంభించిపోయిందని, మౌలిక సదుపాయాలు క్షీణించిపోతున్నాయని జాతీయ, అంతర్జాతీయ మీడియాలో వ్యాసాలు అనేకం వెలువడ్డాయి. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతుండడంతో బెంగళూరు ఇన్‌చార్జి మంత్రి కూడా అయిన ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ అంతర్జాతీయ విమానాశ్రయమున్న నగర ఉత్తరప్రాంతం, సాఫ్ట్‌వేర్, బయోటెక్ కంపెనీలు ఉన్న దక్షిణ ప్రాంతం మధ్య ఒక సొరంగ మార్గాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. దీనివల్ల ఇంజినీర్లు తదితర వృత్తి నిపుణులు, వైట్‌కాలర్ ఉద్యోగుల సులభ ప్రయాణాలకు సౌలభ్యమేర్పడడంతో పాటు నగర పౌరులకు ఇతోధిక మేలు జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి విశ్వసిస్తున్నారు. అయితే ప్రభుత్వ కార్యక్రమాలలో దేనినైనా 'తెల్ల ఏనుగు' (ప్రభుత్వానికి ఆర్థిక గుదిబండ, ప్రజలకు అల్ప ప్రయోజనమూ కలిగించేది) అని వర్ణించవలసింది ఏదైనా ఉంటే అది ఈ టన్నెల్ ప్రాజెక్టేనని చెప్పితీరాలి.

రవాణా రంగ అగ్రగామి భారతీయ నిపుణులు భారత్ ఉద్దండులు అయిన రవాణా నిపుణులు బెంగళూరులోని సుప్రసిద్ధ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఉన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రతిపాదించిన సొరంగమార్గం ప్రణాళిక వివేకవంతమైనది కాదని, అది ఆచరణయోగ్యం కాదని ఆ నిపుణులు స్పష్టం చేశారు. నగర భూగర్భం చాలా సంక్లిష్టమైనది కావడంతో పాటు ప్రతిపాదిత సొరంగ మార్గం ప్రైవేట్ వాహనాల యజమానులకే ఎక్కువ అనుకూలంగా ఉన్నందున ఆ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టక పోవడమే మంచిదని వారు గట్టిగా చెప్పారు. నగర రవాణా సమస్యలకు సరైన పరిష్కారం సిటీ బస్సుల సంఖ్యను ఇతోధికంగా పెంచి ప్రస్తుతమున్న మెట్రో వ్యవస్థతో దానిని సమన్వయం చేయడమేనని ఐఐఎస్ నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రతిస్పందన ఏమిటి? ఆ నిపుణులతో చర్చించడం కాదు కదా. వారితో సమావేశమవడానికి సైతం ఉప ముఖ్యమంత్రి శివకుమార్ నిరాకరించారు. తాను ప్రతిపాదించిన ప్రాజెక్టును అమలుపరిచేందుకే ఆయన కృతనిశ్చయంతో ఉన్నారు. దానివల్ల ప్రభుత్వ ఖజానాపై చాలా భారం పడుతుందన్న వాస్తవాన్ని ఆయన పూర్తిగా ఉపేక్షిస్తున్నారు!

శివకుమార్ రాజకీయాలలో ఆకాం తత్వం, తొందరపాటు స్పష్టంగా కనిపిస్తాయి. ఇదిలావుండగా ఆత్మ విశ్వాసంతో సదా ప్రశాంతంగా ఉండే రాజకీయవేత్త అయిన సిద్ధరామయ్య తన పదవిని నిలబెట్టుకునేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నట్టుగా కనిపిస్తున్నది. ప్రజాబలం మెండుగా ఉన్న నాయకుడు ఆయన. కర్ణాటక చరిత్రలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న మొదటి ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య గణుతికెక్కారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య అధికార కుమ్ములాటలు పాలనా వ్యవహారాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. పాలనాదక్షులు అయిన కేబినెట్ మంత్రులు పలువురు ఉన్నప్పటికీ ప్రధాన నాయకుల మధ్య వివాదాల మూలంగా వారూ తమ తమ మంత్రిత్వ శాఖల విధులపై దృష్టిని కేంద్రీకరించలేక పోతున్నారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం అసమర్థత మూలంగా కర్ణాటకలో ఆ పార్టీ సమస్యలు మరింతగా మిక్కుటమవుతున్నాయి. కాంగ్రెస్‌లో అనేక అధికార కేంద్రాలు ఉండడమే ఇందుకు కారణం. కర్ణాటకకు చెందిన మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ అధ్యక్షుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ వివాదం పరిష్కారంలో పార్టీ హైకమాండ్ వైఖరిని నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగల స్థానంలో ఆయన ఉన్నారు. అయితే ఆయన సోనియా, రాహుల్ పట్ల అమిత గౌరవ విధేయతలతో వ్యవహరించే నాయకుడు. దీనికి తోడు ప్రియాంకగాంధీ కూడా కర్ణాటక వ్యవహారాలలో ఆసక్తి చూపుతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ కారణంగా ఏఐసీసీలో నాలుగు విభిన్న అధికార కేంద్రాలు ఉన్నాయి. సిద్ధరామయ్య, శివకుమార్‌ల మద్దతుదారులు ఆ నలుగురికీ తమ వాదనలు వినిపించవలసి ఉంటుంది. మరి రాష్ట్ర కాంగ్రెస్ సమస్యలు మరింతగా సంక్లిష్టమై పోవడంలో ఆశ్చర్యమేముంది?

స్థానిక దినపత్రికలలో వెలువడుతున్న వార్తలను పరిశీలిస్తే, కర్ణాటక ప్రస్తుత వర్తమాన అభ్యుదయానికి, భావి ప్రగతికి ఎంతో ముఖ్యమైన విషయాలకు తగు ప్రాధాన్యం లభించడమే లేదు. మీడియా శ్రద్ధాసక్తులు ఎంతకూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య నడుస్తున్న పదవీ వివాదం మీదే ఉంటున్నాయి. ఆ మాటకు వస్తే ఈ ఇద్దరు ప్రధాన నాయకులు తమ అధికార పెనుగులాటపై మినహా మరే ప్రజాసంబంధిత విషయమై రవ్వంత శ్రద్ధ చూపడం లేదని కొన్నిసార్లు అనిపిస్తున్నది. కర్ణాటక పురోగతి విషయమై సిద్ధరామయ్యకు ఒకప్పుడు ప్రగతిశీల దార్శనికత ఉండేది. ఇప్పుడు ఆయన పాలనలో అటువంటిదేమీ కనిపించడం లేదు. శివకుమార్ విషయానికి వస్తే ముఖ్యమంత్రి కావాలనే ఆరాటాన్ని నెరవేర్చుకోవడానికే ఆయన ప్రాధాన్యమిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి శద్ధ చూపుతున్న మరో ఏకైక విషయం– తాను ప్రతిపాదించిన బెంగళూరు సొరంగ మార్గం నిర్మాణమే.

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన మొదటి పదవీ కాలంలో సుస్థిర, సమర్థ పాలన సమకూర్చారు. అయితే ప్రస్తుత రెండో పదవీ కాలం, మొదటి పదవీకాలానికి భిన్నంగా ఉన్నది. విధానపరమైన చొరవల కంటే రాజకీయాలకే సిద్ధరామయ్య ప్రాధాన్యమిస్తున్నారు. ఆయన ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు పెరుగుతున్నాయి. పార్టీలో అంతర్గత అనైక్యతతో సిద్ధరామయ్య నిర్ణయాత్మక నాయకత్వాన్ని అందించలేకపోతున్నారు. తాము అధికారమిచ్చిన పార్టీ పాలన సరైన రీతిలో లేదని భావించినప్పుడు ప్రతిపలు కలిసి పనిచేయాలని ప్రజలు కోరుకుంటారు. మే 2028లో కర్ణాటక అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో, బీజేపీ నేతృత్వంలో ప్రతిపలు విజయం సాధిస్తే జరిగేదేమిటి? బీజేపీ కూటమి ఏర్పాటు చేసే ఏ ప్రభుత్వమైనా పాలనాదక్షత లేనిదే అవుతుంది. పైగా మైనారిటీ మత వర్గాల శ్రేయస్సుకు దోహదం చేయని విధానాలనే అది అనుసరిస్తుందని నిశ్చయంగా చెప్పవచ్చు. అయితే తదుపరి అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండు సంవత్సరాలకు పైగా సమయమున్నది. కాంగ్రెస్ తన అంతర్గత వ్యవహారాలను చక్కదిద్దుకుని కన్నడ ప్రజలు కోరుకుంటున్న శ్రేయో పాలనను అందించేందుకు పూనుకోవాలి. మరి కర్ణాటకలో కాంగ్రెస్ ప్రస్థానం అటువంటి మేలు మలుపు తిరుగుతుందా అనేది పూర్తిగా మరో విషయం.

# తెలుగు లోగిళ్లలో భోగి...భాగ్యం!

భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉం. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోం. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా క్దొ కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో



భూమికి దూరం అవ్వట వలన భూమిపై బాగా చలి పెరుగుతుం. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉం. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగుతుం. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణాయానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోం. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందదని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నంని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుం కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుం. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుం. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుం. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుం. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుం. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం.



ఆ విషయంతో విసుగు కగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుం. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందిన. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొంన. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొంన కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్న. తర్వాతు రీహ్యా నుంచి మకర మాసం వస్తున్న సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొంన.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చకాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.--భోగి మంటలు రకరకాల ఆచారాలుసుగంధ ద్రవ్యాలను ఎ ే య ు డ ం మంచిదివిజయవాడ,జనవరి13(ఆర్ఎన్ఎ): సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే పండుగ భోగిగా భావిస్తారు. ఈ భోగి పండుగ రోజును భోగభాగ్యాలు ఇచ్చే విశేషమైన పర్వదినంగా భావిస్తారు. ఈ పండగ రోజున అందరూ తెల్లవారుజామునే నిద్రలేచి భోగి మంటలు వేస్తారు. భోగి పండుగ రోజు పిడకలు వేసి మంటలు వేస్తారు. గోదావరి జిల్లాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో భోగిమంటలు వేయడం ఆనవాయితీ. కొందరు పాతవస్తువులు ఇందులో వేసి పీడ వదులుతుందని నమ్ముతారు. అయితే భోగి మంటల్లో కొన్ని పదార్థాలను ఒక మూటగా కట్టి వేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు కలుగుతాయని.. సకల పీడలు దరిద్రాలు పోతాయని పండితులు చెబుతున్నారు. మనలో చాలా మందికి భోగి మంటలు ఎందుకు వేస్తారో తెలియదు. ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం కాబట్టి పాత వస్తువులు, చెత్తా చెదారం వేసి వీధుల్లో మంటలు పెడతారు. కానీ పురాణాల ప్రకారం భోగి మంటల వెనుక ఒక కథ ఉంది. అదేమిటంటే.. పూర్వం రురువు అనే రాక్షసుడు ఉండేవాడట. ఆ రాక్షసుడు బ్రహ్మదేవుడి గురించి కఠోర తపస్సు చేయగా.. బ్రహ్మదేవుడి కరుణించి ప్రత్యక్షమయ్యాడట. ప్రత్యక్షమై నీ కోరిక ఏంటో చెప్పమని రురువు రాక్షసుడిని అడిగాడట. అప్పుడు ఆ రాక్షసుడు తనకు మరణం లేకుండా వరం ఇవ్వమని బ్రహ్మదేవుడిని అడిగాడట. ఆ కోరికను బ్రహ్మదేవుడు అంగీకరించలేదట. అప్పుడు ఈ రాక్షసుడు ఎవరైనా 30 రోజుల పాటు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి, అవి బాగా మంటగా వేసి ఆ మంటల్లో నన్ను తోస్తేనే మరణించేలా వరం ఇవ్వండి అని బ్రహ్మదేవుడిని కోరాడట. దానికి బ్రహ్మదేవుడు అంగీకరిస్తాడట. అలా రాక్షసుడు మిగిలిన సమయాల్లో మరణించకుండా వరం పొందుతాడట. ఆ వర గర్వంతో దేవతలందరినీ ఎంతో ఇబ్బంది పెట్టేవాడట. ఆ బాధలు భరించలేని దేవతలు అందరూ ఏకమై ధనుర్మాసంలో 30 రోజుల పాటు ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టి.. వాటిని బాగా ఎండిన తర్వాత మంట వేసి.. ఆ మంటలో రురువు రాక్షసుడిని తోస్తారట. అలా ఆ రాక్షసుడి పీడ విరగడైందని.. అప్పటి నుంచి భోగి పండుగ రోజు భోగి మంటలు వేసుకోవడం ఆచారంగా వస్తోందని ఒక కథనం. అంతే కాకుండా ఈ భోగి మంటలు వేయడం వెనుక వైజ్ఞానిక రహస్యం కూడా ఉంది. అదేమిటంటే రురువు అంటే సూక్ష్మక్రిమి అని కూడా అర్థం వస్తుంది. కాబట్టి భోగి మంటలు చలికాలంలో వాతావరణంలో ఉండే సూక్ష్మక్రిములన్నీ తొలగిపోవడానికి తోడ్పడతాయనే సందేశం కూడా అందిస్తుంది. అలాగే మనలోని చెడు గుణాలన్నింటినీ కూడా పండుగ రోజు భోగి మంటల్లో కాల్చేయాలని కూడా చెబుతారు. క ఎర్రటి వస్త్రం తీసుకని అందులో కొంచెం కర్పూరం, కొన్ని తెల్ల ఆవాలు, రెండు గోమతి చక్రాలు ఉంచాలి. ఆ ఎర్రటి వస్త్రాన్ని బాగా మూటకట్టి భోగి మంటల చుట్టూ 3 ప్రదక్షిణలు చేసి.. ఆ మూటను భోగి మంటలో వేయాలి. ఇలా చేయడం వల్ల జాతక దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. అలాగే బాగా అదృష్టం కలిసివస్తుందట. ఈ పరిహారం పాటించడం వల్ల ఈ ఏడాదంతా కుటుంబం సంతోషంగా ఉండటమే కాకుండా ఆర్థిక సమస్యలు తొలగిపోతాయని కూడా చెబుతున్నారు.గ్రహ దోషాలు తొలగి పోవాలంటే.. భోగి పండుగ రోజు ఒక పరిహారం చేయాలని పండితులు చెబుతున్నారు. అదేమిటంటే భోగి మంటల సమయంలో మంటల పక్కన ఒక బిందెడు నీళ్లను ఉంచి.. ఆ నీళ్లు బాగా వేడైన తర్వాత ఆ నీటితో స్నానం చేయడం వల్ల గ్రహ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నారు. అయితే ఇవన్నీ ఎలా ఉన్నా ఆయా ప్రాంతాల ఆచారాల మేరకు భోగిమంటలు వేస్తుండారు. ---నేటితో ముగియనున్న ధనుర్మాస వ్రతంనెలరోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై వతనంతిరుమల,జనవరి13(ఆర్ఎన్ఎ): సూర్యుడు ఏడాదిలో ప్రతి నెలా ఒక్కో రాశిలో సంచరిస్తుంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ నెలను ఆ రాశి పేరుతో పిలుస్తారు. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించి మళ్లీ మకర రాశిలోకి వెళ్లే వరకూ ఉన్న సమయమే ధనుర్మాసం. దక్షిణాయనం దేవతలకు రాత్రి. ఉత్తరాయణం పగలు. ఉత్తరాయణం ముందు వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయం. సూర్యదేవుడు ధనుస్సురాశిలో ప్రవేశించడంతో మొదలై భోగిపండుగ రోజువరకూ, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించేంతవరకూ ఉండే మాసం ధనుర్మాసంగా ఆచరించారు. వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసం ఇ. అందుకు గత నెల రోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు సాగాయి. భోగిరోజు గోదా కళ్యాణంతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదాదేవి రచించిన 'తిరుప్పావై' ని ఈ మాసం రోజులు పఠించారు. ముఖ్యంగా కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల రోజులు సుప్రభాతానికి బదులుగా తిరుప్పావైని పఠించారు. అటువంటి పవిత్రమైన ధనుర్మాసంలో శ్రీమహావిష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో పూజించడం ఆనవాయితీ. శ్రీరగంలో ధనుర్మాస ఉత్సవాలకు ప్రత్యేకత ఉం. అక్కడి శ్రీరంగనాథుడి కోవెలలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం మొత్తం ఇంటి ముందు ఆవుపేడను కలిపిన నీటిని చల్లి బియ్యపుపిండితో అందమైన ముగ్గులు పెట్టి, ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసి, పసుపు, కుంకుమలు, వివిధ పూలను అలంకరించిన గొబ్బిళ్ళను ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల కన్యకు మంచి భర్త లభిస్తాడు, సౌభాగ్యం కలకాలం వర్ధిల్లుతుంది అని నమ్మకం. గోదాదేవి కల్యాణం, కాత్యాయని, శ్రీవ్రతం చేస్తే సకలశుభాలు కలుగుతాయని భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున నిద్రలేచి భక్తిశ్రద్ధలతో ప్రతిమను తయారుచేసి నారాయణుడి ఆవాహన పూజలు చేస్తారు. రోజూ పూజకు పంచామృత స్నానం, తులసి దళాలతో అర్చన, నైవేద్యాలుగా నెయ్యి, బియ్యం, బెల్లం, మిరియాలు, పెసరపప్పు, పొంగ, జీలకర్ర వేసి తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించా. ధనుర్మాసం ప్రారంభమైన నాటి నుంచి పక్షం రోజులు ఈ నైవేద్యాలను, మిగిలిన పక్షం రోజులు దధ్యోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలి. సూత, శౌనకాది మహామునులు వ్రత విధానాన్ని బోధించినట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ధనస్సు సంక్రమణం మొదలు మకర సంక్రమణం వరకు వ్రతాన్ని ఆచరిస్తారు. దీనిని కాత్యాయనీ వ్రతంగా కొందరు ఆచరిస్తారు. ధనుర్మాసంలో గోదారంగనాథ స్వామిని ఆరాధించడం మూలంగా సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ మాసంలో పాశురాలను చదవడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తోంది. ధనుర్మాస వ్రతం ఆచరించడం వలన చాలా పుణ్యం లభిస్తుందని ఏ ం డి తో ు లు ం



చెబుతున్నారు. మాసం రోజులు భగవంతుడిని ఆరాధించి పుణ్య ఫలాలను పొందాలని పండితులు సూచిస్తున్నారు----విగ్రహ రూపంలో ఉన్న స్వామిని పరిణమాడిన గోదాదేవినేడు శ్రీరంగంలో అత్యంత వైభవంగా గోదా కళ్యాణంశ్రీరంగం,జనవరి13(ఆర్ఎన్ఎ): తిరుప్పావై, గోదాదేవి కళ్యాణానికి తమిళనాడులోని శ్రీరంగం విశేష ప్రాధన్యం ఉంది. మిగతా కళ్యాణాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణానికి ఒక విశేషం ఉంది. అన్ని కళ్యాణోత్సవాలతో స్వామికి వైభవం ఉంటే గోదా రంగనాథుల కళ్యాణంలో మాత్రం వైభవం అంతా అమ్మ గోదా దేవికే ఉంటుంది. విష్ణుచిత్తుని కూతరుగా పెరిగిన అమ్మవారు శ్రీరంగనాథుడిని వలచి వరించి స్వామిలో ఐక్యం చెందిన ఇతిహాస పురాణం ఉంది. మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల గోదా కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదా దేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి నిత్యం ఆచరించి తెలియచేసిన కీర్తనలే తిరుప్పావై పాశురాలుగా ప్రసిద్ధి చెందాయి. సీతమ్మ రామచంద్రుణ్ణి వివాహమాడి ఊరుకుంది, పద్మావతి అమ్మవారు శ్రీనివాసున్ని వివాహమాడి ఊరుకుంది, కానీ గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. ఆ వైభవమే తిరుప్పావైగా నెలరోజులు సాగిన తరవాత భోగి రోజు గోదాకళ్యాణంతో ముగిస్తారు. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదలగలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. మూడు పనులు చేసి విగ్రహరూపంలో ఉండే భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అవి కృష్ణమ్ ఉద్భోధ్య, కృష్ణమ్ అధ్యాపయంతి మరియూ 'కృష్ణమ్ బలాత్భృత్య భూంక్తే'. ఆయన ఏమి ఉలకకుండా పడుకుంటే మేల్కొల్పింది. చిన్న పిల్లవాడికి బెత్తం చూపి పాఠం చెప్పినట్లుగా, మనల్ని బాగుచేయడానికి, మనం తెలుసుకోవలసిన విషయాలని మనకి ఆయన ఎట్లా తెలిసేట్టు చేయాలో ఆయనకి పాఠాలు నేర్పింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బంధించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆండాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీదికి చిత్ర వీది అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాగమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా శ్రీవిల్లిపుత్తూరులో కలిసి ఉన్నాడు. శ్రీరంగనాథున్ని వివాహమాడటంతో సీతారాములకే ఇలవేల్పు అయ్యింది. సీతారాములకి తరువాతి కాలంలో అవతరించినా వారికి ఇలవేల్పు అవడం అమ్మ గొప్పతనం. ఈ సందర్భంగా శ్రీరంగంలో గోదా కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ---భోగిపళ్లు పోయడం తెలుగువారి ఆచారంపిల్లల్లో గ్రహపీడ పోవాలనే భోగి పళ్ల వ్యవహారంరాజమహేంద్రవరం,జనవరి13(ఆర్ఎన్ఎ):తెలుగు ప్రజలు జరుపుకొనే ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగను మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకొంటారు. ఈ మూడు రోజుల్లో తొలి రోజును భోగి పండుగగా.. రెండో రోజును మకర సంక్రాంతి పండుగగా.. మూడో రోజును కనుమ పండుగగా పిలుస్తారు. అయితే.. ఈ భోగి పండుగ రోజు ఆచరించే ప్రధానమైన ఆచారాల్లో భోగి మంటలు వేయడమే కాకుండా భోగి పళ్లు పోయడం కూడా ఉంటుంది. భోగి పండుగ రోజు సాయంత్రం పెద్దలు తమ ఇంట్లోని ఐదు లేదా ఆరేళ్లలోపు చిన్నారుల తలపై రేగుపళ్లు పోస్తారు. వీటినే భోగి పళ్లు అంటారు. ఈ భోగి పండ్ల కోసం రేగు పండ్లు, చెరుకు గడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణెళిలు తీసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శనగలు, చిటికెడు పసుపు, కొన్ని బియ్యం కూడా కలుపుతారు. ఈ భోగి పండుగ రోజున సాయంత్రం పూట చుట్టుపక్కల ఉండే పెద్దవాళ్లను పిలిచి వారితో పిల్లలకు దిష్టి తీయిస్తారు. గుప్పిట నిండా భోగి పళ్లు తీసుకుని మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి తలపై పోస్తారు. వాటిని పిల్లలు ఆనందంగా ఏరుకుంటారు.భోగి పీడ తొలగాలంటే శాస్త్రం ఒక ఉపదేశం చేసిం. అదేమిటంటే.. చెరుకు ముక్కలు, రేగు పండ్లు, పైసలు ఈ మూడింటిని కపి చిన్న పిల్ల కూర్చోబెట్టి దిగదుడుపు తీసి తలపై నుంచి కిందకి వదిలేస్తారు. ఇలా చేయడం వల్ల భోగి పీడ తొలగిపోయి.. వాళ్లు భోగం అనుభవించడానికి కావల్సిన శక్తిని పొందుతారని నమ్మిక. సాధారణంగా చిన్న పిల్లలకు నర దృష్టి , గ్రహపీడ కలుగుతూ ఉంటుం. చిన్న పిల్లల తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుం. కాబట్టి తలపై భోగి పండ్లు పోసి ఆ బ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే పిల్లల్లో జ్ఞానం పెరుగుతుం. అంతే కాకుండా భోగి పండ్లను విష్ణుమూర్తి స్వరూపంగా భావిస్తారు. కాబట్టి రేగి పళ్ళు పిల్లల తలపై పోయడం వల్ల శ్రీమన్నారాయణుడి ఆశీస్సులు లభిస్తాయని, పిల్లలపై ఉన్న చెడు దృష్టి తొలిగిపోతుందని చెబుతారు. అంతే కాకుండా సూర్యభగవానుడి ఆశీస్సులు పిల్లలకి ఉండాలనే సూచనగా కూడా ఈ భోగి పళ్లు పోస్తారు. ఇంకా రేగు పళ్ళతో పాటు బంతిపూల రెక్కలని కూడా వాడటం వల్ల పిల్లల చుట్టుపక్కల ఉండే క్రిములు మాయమైపోతాయట. క్రిములను చంపడమేనది బంతిపూలకి ఉన్న ప్రాథమిక లక్షణంగా చెబుతారు. అంతే కాకుండా చర్మ సంబంధమైన వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించే లక్షణం కూడా వీటికి ఉంటుందట

# ఏపీలోయదేచ్ఛగా కోడి పందేలు

విజయవాడ, జనవరి 15, ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సందడి కోడిపందేల బరుల్లోనే కనిపిస్తోంది. పండుగ సంప్రదాయం పేరుతో నిర్వహించే కోడి పందేల కోసం ఉభయ గోదావరి, కృష్ణా, కాకినాడ, గుంటూరు వంటి జిల్లాల్లో ప్రారంభమయ్యాయి. హైకోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గ్రామాల్లో బరులు భారీగా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది బరుల సంఖ్య గతంతో పోలిస్తే భారీగా పెరగడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లాలోనే గతేడాది 200 వరకు ఉన్న బరులు, ఈసారి 450 వరకు పెరిగినట్లు తెలుస్తోంది. ఒక్కో బరి వద్ద కోట్లాది రూపాయల పందేలు సాగనున్నాయి.పందేల కోసం నిర్వాహకులు ఫైవ్ స్టార్ హోటల్ రేంజ్‌లో హంగులు అద్దారు. 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలో బరులు ఏర్పాటు చేసి, విదేశీ పర్యాటకులు, ప్రముఖుల కోసం వీఐపీ లాంజ్‌లు, ఏసీ గదులు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, రాత్రి వేళల కోసం ఫ్లడ్ లైట్లు సిద్ధం చేశారు. కేవలం పందేలే కాకుండా, గుండాట, పేకాట వంటి జూద క్రీడలకు కూడా ప్రత్యేక స్థావరాలు వెలిశాయి. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుంచి పందెగాళ్లు తరలి వస్తుండటంతో ఇప్పటికే గోదావరి జిల్లాల్లోని హోటల్ రూమ్స్ అన్నీ ఫుల్ అయిపోయాయి. పందెం కోళ్ల విక్రయాలు కూడా రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. జాతి కోళ్లకు రూ. 30 వేల నుంచి రూ. 3 లక్షల వరకు ధర పలుకుతోంది. ముఖ్యంగా కత్తులు కట్టి నిర్వహించే పందేల కోసం పందెం రాయుళ్లు ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. కొన్ని చోట్ల నిర్వాహకులు విజేతలకు బుల్లెట్ బైకులు, కార్లను బహుమతులుగా ప్రకటిస్తూ పందెగాళ్లను ఆకర్షిస్తున్నారు. కేవలం భోగి రోజే సుమారు రూ. 70 కోట్ల వరకు లావాదేవీలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

ఈ సారి నెల్లూరు, రాయలసీమలో కూడా కోడిపందేల బరులు ఏర్పాటు చేస్తున్నట్లుగా సోషల్ మీడియాలో కొంత మంది వీడియోలు పోస్టు చేస్తున్నారు.

హైకోర్టు ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలు, ఏఐ టెక్నాలజీతో మారుమూల ప్రాంతాలను పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఎలూరు, కృష్ణా జిల్లాల్లో పలుచోట్ల బరులను ధ్వంసం చేయడమే కాకుండా, కోడి కత్తులను తయారు చేసే కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జూదం సొమ్మును స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్నారు. సంప్రదాయం పేరుతో జంతుహింసకు పాల్పడకూడదని కలెక్టర్లు, ఎస్పీలు స్పష్టం చేస్తున్నారు. వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదిరులు తిలకించారు.

# గంట చొప్పున హోటల్స్ రెంట్

భీమవరం, జనవరి 15 సంక్రాంతి పండగ అంటే తెలుగు ప్రజలకు ముందుగా ఆంధ్రప్రదేశ్ , అందునా ఉభయ గోదావరి జిల్లాలే గుర్తుకు వస్తాయి. సంక్రాంతి సంబరాలు అనగానే గుర్తుకు వచ్చే మరో విషయం కోడి పందాలు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఎక్కడెక్కడి నుంచో పందెం రాయుళ్లు ఏపీకి తరలి వస్తుంటారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం కోడి పందాలకు సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది ఈ పందాలను తిలకించడానికి, పాల్గొనడానికి భారీ ఎత్తున పందెం రాయుళ్లు, సామాన్య ప్రజలు తరలివస్తున్నారు.ఈసారి హైటెక్ సౌకర్యాలతో బరులను తీర్చిదిద్దుతున్నారు. కోడి పందాల నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లాలో.. అందునా భీమవరంలోని హోటళ్లు, లాడ్జీలు పూర్తిగా నిండిపోయాయి. ఇదే అదునుగా హోటల్ యజమానులు అద్దెలను భారీగా పెంచుతున్నారు. ఫైవ్ స్టార్ హోటల్స్‌కు ధీటుగా రోజుకు రూ.15 వేల నుంచి 30 వేల వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని హోటల్స్‌లో అయితే మూడు రోజులకు రూ.లక్ష అద్దె వసూలు చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.సాధారణంగా హైదరాబాద్‌లో స్టార్ హోటళ్లు.. సాధారణ రోజుల్లో రూ.9 వేల వరకు వసూలు చేస్తుండగా.. ప్రత్యేక సందర్భాల్లో రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు వసూలు చేస్తుంటాయి. ఇప్పుడు భీమవరం హోటళ్లు కూడా ఇదే స్థాయిలో అద్దెలు వసూలు చేస్తున్నాయి. ఈ కోడి పందాల వల్ల భీమవరం హోటల్ ఓనర్ల దశ తిరిగింది. పండగ ఐదు రోజులు వీరు భారీగా సంపాదించుకోబోతున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, ఆకివీడు, తణుకు, నరసాపురం, ఏలూరు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు వంటి ప్రాంతాల్లో దాదాపు 150 హోటళ్లు ఉన్నాయి. ప్రస్తుతం వీటిలో ఒక్క గది కూడా ఖాళీగా లేదు. హోటళ్లు, లాడ్జీల్లో ఒక రోజుకు మాత్రమే గదులు ఇవ్వడం లేదు. 3 రోజుల ప్యాకేజీతోనే కేటాయిస్తున్నారు. భీమవరం, ఏలూరు, తణుకు ప్రాంతాల్లో హోటల్ స్థాయిని బట్టి, ఒక్క గదికి రూ.30 వేల నుంచి రూ.60 వేల వరకు వసూలు చేస్తున్నారు. భీమవరంలోని రెండు ప్రముఖ హోటళ్లలో, ఒక గదికి.. మూడు రోజులకు రూ.లక్ష చొప్పున 60 గదులను రిజర్వ్ చేశారు. సాధారణ రోజుల్లో, లాడ్జీ, హోటల్ స్థాయిని బట్టి రోజుకు రూ.1000 నుంచి రూ.5 వేల వరకు ఉంటుంది.కానీ కోడి పందాల క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని... ఈసారి గత సంవత్సరం కంటే ధరలను బాగా పెంచేశారు. దీంతో గోదావరి అందాలను చూడటానికి ప్రణాళికలు వేసుకున్న సామాన్య పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇక కొందరు అయితే గదుల కోసం జిల్లాలోని తమ బంధువులు, రాజకీయ నాయకులను సంప్రదిస్తున్నారు. మరి కొందరు ప్రైవేటు ఇళ్లు, శుభకార్యాలు నిర్వహించే విడిది వేదికలను అద్దెకు తీసుకుంటున్నారు.ఇక ఈ సారి కూడా కోడి పందాల్లో.. కోట్లలో డబ్బులు కురిపించేందుకు బరుల నిర్వాహకులు ఇప్పటికే పందెం కాసేవారితో సంప్రదింపులు జరిపారు. కొన్నిచోట్ల, గత సంవత్సరం పెద్ద మొత్తంలో పందెం గెలిచిన వారితో తమ బరికే రావాలని ఒప్పందాలు చేసుకున్నారు.

క్రితం సంవత్సరం కోటి రూపాయలకు పైగా పందెం గెలుచుకున్న తాడేపల్లిగూడెంలో, 2.5 కోట్ల రూపాయలకు ఒక పందెం సిద్ధమైంది. దీనిపై నిర్వాహకులు పెద్ద ఎత్తున ప్రచారం మొదలుపెట్టారు.

# కొత్త వాహనాలపై 10 శాతం రోడ్ సెస్సు

నెల్లూరు, జనవరి 15, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్రాంతి పండగ సమయంలో ప్రజలకు షాక్ ఇచ్చింది. వాహనాల కొనుగోలుపై పది శాతం రోడ్ సెస్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మోటార్ చట్టంలోని రూల్స్ సవరిస్తూ ఈ ఆదేశాలు వెల్లడించింది ప్రభుత్వం. ఇకపై వాహనాలు కొనుగోలు చేసిన వ్యక్తులు పదిశాతం రోడ్డు సెస్ రూపంలో అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఏటా 70 వేలకుపైగా వాహనాలు కొనుగోలు జరుగుతుందని దీంతో 270 కోట్లకుపైగా ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని పది శాతం తగ్గించింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఆమేరకు రోడ్ సెస్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ అమలు చేసిన తర్వాత అన్నివాహనాలపై 28 శాతం పన్ను విధించింది. అయితే ప్రజలకు ఊరట కల్పించాలనే ఉద్దేశంతో గత సెప్టెంబర్ నుంచి ఆ పన్ను పరిధిని 28 నుంచి 18 శాతానికి తగ్గించింది. దీంతో ప్రజలకు భారీ ఊరట లభించింది. లగ్జరీ, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వాహనాలపై మాత్రం అదే స్థాయిలో జీఎస్టీని కొనసాగిస్తున్నారు. పదిశాతం జీఎస్టీ తగ్గిన తర్వాత వాహనాల కొనుగోలుదారులు చాలా వేగంగా పెరిగారు. వాహనాల కొనుళ్లు భారీగా పెరిగాయి. కేంద్రం తగ్గించిన పది శాతం జీఎస్టీని రోడ్ సెస్‌గా మార్చింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఏదో రూపంలో గట్టెక్కించాలని కూటమి ప్రభుత్వం చూస్తోంది. అందుకే ప్రజలందరిపై భారం లేకుండా ఉండేలా కేవలం భరించగలిగే వారిపై భారం మోపేందుకు ప్రయత్నించింది. ఈ మేరకు గత వారంలో సమావేశమైన మంత్రివర్గం రోడ్డు సెస్ పేరుతో కొత్త వాహనాలపై పది శాతం సెస్ విధించాలని నిర్ణయించింది. దీని ప్రకారం అధికారిక ఉత్తర్వులు విడుదల చేసింది.

# వైసీపీ క్షేత్రస్థాయిపై దృష్టి

విజయవాడ, జనవరి 15, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో సంస్థాగత బలాన్ని పెంచుకోవాలనే లక్ష్యంతో అధినాయకత్వం కీలక ఆదేశాలు జారీ చేస్తోంది. బూత్ లెవెల్ దాకా కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆ దిశగా అన్ని స్థాయిల నాయకత్వం సమన్వయంతో పనిచేయాలని పార్టీ నేతలకు సూచిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంచార్జిలను నియమించగా, లోక్ సభ స్థానాలకు కూడా ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ప్రాంతాల వారీగా కోఆర్డినేటర్లు, అనుబంధ విభాగాలకు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించి ఒక స్పష్టమైన నిర్మాణాన్ని సిద్ధం చేశారు. ఇదే మోడల్‌ను గ్రామం, వార్డు, బూత్ స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్టీ భావిస్తోంది.అయితే ఈ ఆలోచనల అమలులో వేగం మాత్రం ఆశించిన స్థాయిలో లేదనే చర్చ కొనసాగుతోంది. కమిటీల ఏర్పాటు కోసం అవసరమైన ఉత్సాహం అన్ని చోట్ల కనిపించడం లేదని పార్టీ వర్గాలు అనుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో నర్సీపట్నంనియోజకవర్గం మాత్రం ప్రత్యేకంగా నిలిచింది. అక్కడ బూత్ లెవెల్ వరకు కమిటీలను పూర్తి చేసి ముందంజలో నిలవడంతో పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి (స్వయంగా అభినందనలు తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జి పెట్ల ఉమాశంకర్ గణేష్ చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఇదే తరహాలో మిగిలిన చోట్ల కూడా పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటేనే భవిష్యత్ రాజకీయ పోరాటాలకు సిద్ధంగా ఉండవచ్చని జగన్ భావిస్తున్నారు. కమిటీల ప్రక్రియ పూర్తయిన తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగంగా చేపట్టాలని నిర్ణయించారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తలను చురుగ్గా పార్టీలో భాగస్వాముల్ని చేయాలన్నది నాయకత్వం లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా వేలాది మంది క్యాడర్‌కు పదవులు లభిస్తాయని, నిజంగా పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని కూడా పార్టీ చెబుతోంది. అయినా ఆచరణలో మాత్రం కొన్ని నియోజకవర్గాల్లో నెలల తరబడి ఆలస్యం జరుగుతుండడం గమనార్హం.అధినాయకత్వం పదే పదే గుర్తుచేస్తుండడంతో జిల్లాల స్థాయిలో సమీక్షలు మొదలయ్యాయి. రాయలసీమ నుంచి గోదావరి జిల్లాలు వరకు కీలక నేతలతో సమావేశాలు నిర్వహించి, ఎక్కడ ఎంతవరకు కమిటీల ఏర్పాటు పూర్తైందో వివరాలు అడుగుతున్నారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా పార్టీ నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపైనే చర్చ జరుగుతోందని సమాచారం. కమిటీలను కేవలం ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని డిజిటల్ రూపంలో నమోదు చేయాలని కూడా సూచనలు ఇస్తున్నారు.ఇంకో కీలక నిర్ణయం ప్రతి పార్టీ సభ్యుడికి గుర్తింపు కార్డు ఇవ్వడం. దీని ద్వారా కార్యకర్తల పనితీరును ఎప్పటికప్పుడు అంచనా వేసి, అర్హులైన వారికి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించాలని పార్టీ భావిస్తోంది. కమిటీల కూర్పు పూర్తయితే అధినేత జిల్లా పర్యటనలు కూడా ప్రారంభిస్తారని చెబుతున్నారు. కానీ అసలు సమస్య మాత్రం నాయకుల స్థాయిలోనే ఉందని, ఆదేశాల అమలులో జాప్యం ఎందుకు జరుగుతోందన్నదే ఇప్పుడు పార్టీలో ప్రధాన చర్చగా మారింది.

# కోనసీమలో కనువిందు చేస్తున్న ప్రబల తీర్థాలు

కాకినాడ జనవరి 15, సంక్రాంతి సంబరాలు అంటే గోదావరి జిల్లాలకు ప్రత్యేక స్థానం ఉంది. సొంతూరికి వెళ్లినా వెళ్లకపోయినా గోదావరి జిల్లాల్లోని సంక్రాంతి సంబరాలను వెళ్లి చూడాలని అనుకోని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. చాలా మంది ప్రత్యేక సెలవులు తీసుకొని మరీ అక్కడ జరిగే వేడుకల కోసం వస్తుంటారు. దేశ విదేశాల నుంచి జనం ఇక్కడ జరిగే ఉత్సవాల చూసేందుకు తరలి వస్తుంటారు. అలా వెళ్లిన వాళ్లు ఎక్కడ ఉన్నా ఏ చోట ఉన్నా సరే కొన్ని ప్రాంతాలను మాత్రం సందర్శించాలి. అలాంటి ప్రదేశాల్లో ఒకటి ప్రభల తీర్థం. గోదావరి జిల్లాలు పచ్చని పంట పొలాలు, గోదావరి నది ఒడ్డున విస్తరించిన కొబ్బరితోటలు, సంప్రదాయక వేడుక ఇవన్నీ కలిసి ఈ ప్రాంతాన్ని పర్యాటకులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నాయి. ముఖ్యంగా సంక్రాంతి మూడు రోజుల వేడుకల్లో కనుమ రోజున జరిగే ప్రభల తీర్థం అనేది ఒక అద్భుతమైన సాంస్కృతిక వారసత్వం పండగ. ఈ ఫెస్టివల్‌కు గోదావరి జిల్లాలలో పర్యటించే వాళ్లు కచ్చితంగా ఈ ప్రభల తీర్థం చూసి తీరాల్సిందే. నాలుగు వందల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈ వేడుక ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫెస్టివల్‌గా గుర్తింపు పొందింది. అసలు ఈ వేడుక జరిగే ప్రాంతానికి ఎలా వెళ్లాలి. అక్కడకు వెళ్లిన తర్వాత ఏం చూడాలి, ప్రత్యేకత ఏంటో చూద్దాం. ప్రభల తీర్థం అనేది మకర సంక్రాంతి పండుగలో మూడో రోజు అయిన కనుమ రోజున జరిగే పురాతన వేడుక. ఇది ముఖ్యంగా కోనసీమ జిల్లాలోని జగ్గన్న తోట అనే ప్రదేశంలో జరుగుతుంది. తూర్పుగోదావరి జిల్లా అంబాజీపేట మండలం మోసలపల్లి గ్రామంలో ఉందీ జగ్గన్న తోట. ప్రభలు అంటే అర్చన టవర్లు లేదా రంగు రంగుల దీపాలు, దేవతల విగ్రహాలతో అలంకరించిన రథాలు లాంటివన్నమాట. ఈ వేడుకలో చుట్టూ ఉన్న 11 గ్రామాల నుంచి ప్రజలు తమ గ్రామ దేవతల విగ్రహాలను ప్రభలు మీదుగా పెట్టి ఊరేగింపుగా తీసుకొస్తారు. ఇది ఏక దశ రుద్రులు ప్రపంచ శాంతి కోసం సమావేశమైన పవిత్ర స్థలంగా భావిస్తారు. ఇది నాలుగు వందల సంవత్సరాల నుంచి జరుగుతున్న వేడుకగా చెబుతారు. 16వ శతాబ్దంలో ప్రారంభమైన ఈ సంబరానికి దీన్ని ప్రభుత్వం ఈ మధ్య కాలంలో రాష్ట్ర వేడుకగా గుర్తించింది. దీని వల్ల పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. ప్రభల తీర్థం ముఖ్యంగా జగ్గన్న తోటలో జరుగుతుంది. ఇది కోనసీమ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న సుందరమైన కొబ్బరి తోట. రాజమండ్రి నుంచి సుమారు 40-50 కిలోమీటర్ల దూరంలో ఉంది. అమలాపురం నుంచి 20 కిలోమీటర్ల దూరం. ఈ ప్రాంతం తూర్పుగోదావరి జిల్లాలో భాగం, కానీ కోనసీమ డెల్టా అని పిలుస్తారు. సంక్రాంతి సందర్భంగా చాలా మంది పర్యాటకులు ఈ ప్రాంతానికి వెళ్తారు. అందుకే ప్రభుత్వం ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించింది. నేషనల్ హైవే 216 ద్వారా రాజమండ్రి నుంచి అమలాపురం వరకు మంచి రోడ్డు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి లోకల్ రోడ్స్ ద్వారా జగ్గన్న తోటకు చేరుకోవచ్చు. రోడ్డు బాగానే ఉంటుంది. సంక్రాంతి వేళ ట్రాఫిక్ జామ్ ఉండొచ్చు. ప్రైవేటు టాక్సీలు, కార్లను కూడా బుక్ చేసుకొని వెళ్లొచ్చు. రాజమండ్రి నుంచి ప్రభల తీర్థం వెళ్లేందుకు 800-1200 రూపాయలు రెంట్ ఉంటుందని అంటున్నారు. ఆర్టీసీ ఈ ప్రాంతానికి స్పెషల్ సర్వీస్‌లు నడుపుతోంది. విజయవాడ, రాజమండ్రి, విశాఖ పట్నం, హైదరాబాద్, చెన్నై నుంచి కూడా డైరెక్ట్ బస్‌లు ఉన్నాయి. ఒకవేళ రాజమండ్రి నుంచి వెళ్లాలంటే గంట నుంచి గంటన్నర సమయం పడుతుంది. టికెట్ ఖరీదు 50 నుంచి వంద రూపాయలు ఉంటుంది. రైలులో రాజమండ్రి చేరుకొని అక్కడి నుంచి ప్రభల తీర్థం వేడుకకు వెళ్లొచ్చు. జగన్నతోటకు చేరుకున్న తర్వాత పర్యాటకులకు అనేక ప్రాంతాలు ప్రత్యేకంగా ఆహ్వానిస్తాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమయ్యే ప్రభల ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. 11 గ్రామాల నుంచి 20 నుంచి 30 అడుగుల ఎత్తుతో అందంగా ముస్తాబైన ప్రభలు, దేవతా విగ్రహాలు ఆకట్టుకుంటాయి. రాత్రి సమయంలో దీపాలు వెలిగించినప్పుడు రాత్రి వేళలో సూరీడు ఉదయించాడా అనే భ్రమ కలుగుతుంది. నిజంగా చూడటానికి ఇదో విజువల్ ట్రీట్‌లా ఉంటుంది. వీటికి తోడు సాంస్కృతిక ప్రదర్శనలు, ఫోక్ డాన్స్‌లు, కచేరీలు, డ్రాగన్ బోట్ రేస్‌లు, రూరల్ గేమ్స్ మరింత ఆనందాన్ని తీసుకొస్తాయి. ప్రభల తీర్థం చుట్టూ ఉన్న కొబ్బరి తోటలు, గోదావరి నదీ వ్యూ అద్భుతంగా కనిపిస్తుంది. పర్యాటకులు బోట్ రైడ్స్ తీసుకొని నదీ సంగమాలు చూడొచ్చు. సమీపంలోని అంతర్వేది బీచ్, ద్రాక్షారామం ఆలయం విజిట్ చేయవచ్చు.

# సింహపురిలో మారుతున్న లెక్కలు

నెల్లూరు, జనవరి 15, ఆంధ్రా ప్రాంతంల్లో నెల్లూరు జిల్లాను రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన ప్రాంతంగా చెప్పుకుంటారు. ఈ జిల్లాలో నుంచి ఎన్నో దశాబ్దాలుగా ప్రముఖ నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. అలాంటి జిల్లాలో ఇప్పుడు మరోసారి రాజకీయ వేడి పెరిగింది. ఏపీలోకూటమి ప్రభుత్వం ఏర్పడి త్వరలో రెండేళ్లు పూర్తికాబోతుండటంతో, ఈ ఏడాది తప్పకుండా మంత్రి వర్గ విస్తరణ ఉంటుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఈ ప్రక్రియలో కొంతమంది ప్రస్తుత మంత్రులను తప్పిస్తారని, కొత్తవారికి అవకాశం ఇస్తారని జిల్లావ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది.ఒకప్పుడు కాంగ్రెస్, తరువాత వైసీపీ కు బలమైన అడ్డాగా ఉన్న నెల్లూరు జిల్లాలో, తాజా ఎన్నికల్లో టీడీపీ కూటమి పూర్తిస్థాయి ఆధిక్యత సాధించింది. పది అసెంబ్లీ స్థానాలతో పాటు ఎంపీ సీటును కూడా గెలుచుకుని జిల్లాలో రాజకీయ సమీకరణాలను తలకిందులు చేసింది. 2014, 2019 ఎన్నికల్లో టీడీపీకి ప్రతికూల పరిస్థితులు ఎదురైన ఈ జిల్లాలో, ఈసారి ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అందుకే ఈ విజయాన్ని నిలబెట్టుకోవాలన్న ఆలోచనలో కూటమి నేతలు ఉన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన తరువాత నెల్లూరు జిల్లా నుంచి సీనియర్ నేత ఆనం రామనారాయణరెడ్డి కి మంత్రి పదవి లభించింది. ఆయనకు దేవాదాయ శాఖ ను కేటాయించారు. అయితే తన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని మరింత కీలక శాఖ దక్కుతుందని ఆయన భావించినట్లు చెబుతారు. కానీ అలా జరగకపోవడంతో ఆయన రాజకీయ కార్యకలాపాలు కూడా పరిమితంగానే ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే విస్తరణలో ఆయనకు మళ్లీ అవకాశం దక్కడం కష్టమేనని జిల్లాలో చర్చ సాగుతోంది.ఇక నెల్లూరు జిల్లాలో మంత్రి పదవి అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినా ఎమ్మెల్సీగా చేసి మరీ కీలక శాఖ అప్పగించిన ఉదాహరణ ఆయనది. ఈసారి సర్వేపల్లి నుంచి గెలిచి అసెంబ్లీలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు కేబినెట్‌లో చోటు దక్కలేదు. కనుక ఈసారి అవకాశం వస్తే ఆయనకు మంత్రిపదవి ఖాయమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఒకవేళ ఆయనకు అవకాశం ఇవ్వకపోతే, వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నెల్లూరు రూరల్ నేత కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. అయితే ఇప్పటికే అర్బన్ ప్రాంతం నుంచి నారాయణ మంత్రిగా ఉండటంతో, ఒకే పరిధిలో ఇద్దరికి అవకాశం ఇస్తే ప్రాంతీయ సమతూకం దెబ్బతింటుందనే వాదన ఉంది.ఈ పరిస్థితుల్లో మహిళా కోటా, సామాజిక సమీకరణలు అన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది. కోవూరు నుంచి ఆమె సాధించిన విజయం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకప్పుడు వరుస విజయాలు సాధించిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ను ఓడించి, అక్కడ టీడీపీకి బలమైన పునాది వేసిన ఘనత ఆమెదే. మొత్తం మీద నెల్లూరు జిల్లాలో రెండో మంత్రి పదవి ఎవరికన్నది ఉత్కంఠగా మారింది. అయితే ఈ ప్రచారంలో ఆనం మళ్లీ మంత్రిగా కొనసాగడం కష్టమేనని మాట మాత్రం స్పష్టంగా వినిపిస్తోంది. ఇప్పుడు అంతా రాజకీయ నిర్ణయాలపై ఆధారపడి ఉంది.

# ఎట్టకేలకు ఆ ఊరికి బస్సు

కర్నూలు, జనవరి 15, ఇరవై ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కర్నూలు జిల్లా నిట్రవట్టి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు పునఃప్రారంభమయ్యాయి. అధ్వాన రోడ్ల కారణంగా నిలిచిపోయిన బస్సు సేవలు, విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి అధికారులు ఈ చర్య తీసుకున్నారు. బస్సు రాకతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రయాణించారు. బస్సు రావడంతో వారంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఆ ఊరి ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది.. దాదాపు 20 ఏళ్ల తర్వాత గ్రామం మొత్తం పండగ చేసుకుంది. 20 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామానికి ఆర్టీసీ బస్సు మళ్లీ పరుగులు తీసింది. రోడ్డు అధ్వానంగా మారడంతో 20 ఏళ్ల క్రితం నిలిచిపోయిన బస్సు సేవలు, విద్యార్థులు, గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. మంగళవారం నుంచి ఆర్టీసీ బస్సును పునఃప్రారంభించారు. బస్సు రాకతో పురస్కరించుకుని గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, అందరూ కలిసి బస్సులో ప్రయాణించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. 20 ఏళ్ల తర్వాత తమ గ్రామానికి బస్సు రావడం తమ జీవితంలో ఒక మధురమైన క్షణమని చెబుతున్నారు.హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామంలో రహదారి సరిగా లేకపోవడంతో ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయి. దీనివల్ల గ్రామం నుంచి ఆలూరులోని కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఇతర పనుల నిమిత్తం ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ (జేసీ) దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఆర్టీసీ అధికారులు రహదారి పరిస్థితిని, ప్రయాణికుల సంఖ్యను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికుల అవసరాలను గుర్తించి, బస్సు సేవలను పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో మళ్లీ బస్సు గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు ఎంతో సంతోషించారు. ఆర్టీసీ బస్సు రాకతో తమ ప్రయాణాలు సులభంగా ఉంటాయని చెబుతున్నారు. తమ సమస్యను పరిష్కరించిన ప్రభుత్వానికి, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు సమస్య కారణంగా బస్సు రాకపోవడం ఆసక్తికర కారణమని చెప్పాలి.'గతంలో రోడ్డు దెబ్బతినడంతో పాటు, ఆదాయం తగ్గింది. దీంతో అప్పట్లో బస్సు సౌకర్యం నిలిపేశారు. కానీ ఆలూరుకు వెళ్లి చదువుకునే విద్యార్థులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది అధికారుల దృష్టికి వెళ్లడంతో అధికారులు స్పందించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించారు. దీంతో 20 ఏళ్ల తర్వాత నిట్రవట్టి గ్రామానికి బస్సు వచ్చింది. మిగిలిన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేలా అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారిస్తాము' అని స్థానిక జెడ్పీటీసీ తెలిపారు.

# తెలంగాణలోకి జనసేన ఎంట్రీ




హైదరాబాద్, జనవరి 15 జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణాన్ని గమనిస్తే, ఆయన బీజేపీ తో ఉన్న అనుబంధం చాలా గట్టిదిగా కనిపిస్తుంది. కాషాయం సిద్ధాంతాలకు జీవితాంతం అంకితమైన నేతల కంటే కూడా పవన్ కళ్యాణ్ బీజేపీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. తన సొంత పార్టీ కంటే ఎక్కువగా ఆ పార్టీ భావజాలాన్ని ఆయన ప్రస్తావించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా సనాతన ధర్మం గురించి పవన్ తరచుగా మాట్లాడటం ద్వారా, తెలుగునాట హిందూత్వ భావనకు ఒక మాస్ ఆకర్షణ తీసుకురాగలిగారని అంటారు. ప్రధాని నరేంద్ర మోదీ పట్ల తనకు ఉన్న గౌరవాన్ని, అభిమానాన్ని పవన్ స్వయంగా పలుమార్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ , బీజేపీ, జనసేన కలసి కూటమి ఏర్పాటు కావడంలో కూడా పవన్ కీలక పాత్ర పోషించారన్నది అందరూ అంగీకరించే విషయమే.అయితే ఇలాంటి నేపథ్యంతో ఉన్న పవన్, తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి కొంత దూరంగా వెళ్తున్నారా అన్న ప్రశ్న ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఫిబ్రవరిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ఒంటరిగా పోటీ చేస్తుందని మొదట ప్రకటించింది. ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ మీడియాకు వెల్లడించారు. స్థానికంగా అడహాక్ కమిటీలను ఏర్పాటు చేస్తూ, బలమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని ఆయన చెప్పారు. పవన్ కూడా ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుంటూ ప్రజల్లోకి వచ్చి పర్యటనలు చేస్తారని స్పష్టం చేశారు. దీంతో తెలంగాణలో జనసేన స్వతంత్రంగా అడుగులు వేయడం వేగం పెంచిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.మరోవైపు తెలంగాణలో సొంతంగా ఎదిగి అధికారాన్ని సాధించాలనే లక్ష్యంతో బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. గతంలో బీఆర్ఎస్ , ప్రస్తుతం కాంగ్రెస్ పాలన చూసిన ప్రజలు తమకు అవకాశం ఇస్తారని ఆ పార్టీ ఆశిస్తోంది. ఇలాంటి సమయంలో జనసేన ఆకస్మికంగా ఎన్నికల బరిలోకి దిగడం బీజేపీ నేతలకు కొంత ఆశ్చర్యం కలిగించినట్లు సమాచారం. ఈ పరిణామాలపై కేంద్ర స్థాయి నేతలు కూడా రాష్ట్ర నాయకత్వం నుంచి వివరాలు కోరుతున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.ఈ దశలో తెలంగాణ బీజేపీ కూడా స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జనసేనతో పొత్తు అవసరం లేదని స్పష్టంగా చెప్పారు. దీనిపై జనసేన నుంచి మళ్లీ స్పందన వచ్చింది. తెలంగాణపై పవన్‌కు ప్రత్యేకమైన ప్రేమ ఉందని, అందుకే మున్సిపల్ ఎన్నికలు , జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తాళ్లూరి రామ్ వెల్లడించారు.జనసేన పోటీ చేయడం వల్ల ఓట్ల చీలిక జరుగుతుందా, దాని ప్రభావం ఏ పార్టీలపై పడుతుందన్నది మరో చర్చగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పొత్తుల ప్రభావం తెలంగాణ రాజకీయాలపై ఎంతవరకు పడుతుందన్న ప్రశ్న కూడా ముందుకొస్తోంది. బీజేపీ జాతీయ నాయకత్వంతో పవన్ నేరుగా సంబంధాలు కలిగి ఉండటంతో, చివరి నిమిషంలో పొత్తులపై నిర్ణయం వస్తుందా లేక అందరూ విడివిడిగా పోటీ చేస్తారా అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది.

# మేడారానికి అంతా సిద్ధం



వరంగల్, జనవరి 15, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో? ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని చూస్తోంది. ఓవైపు అభివృద్ధి పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు మేడారం జాతర జరగనుంది.మేడారం జాతర పనులను సీఎస్ రామకృష్ణారావు, ములుగు జిల్లా కలెక్టర్, పలువురు ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ? ఈ ఏడాది దాదాపు మూడు కోట్ల మంది భక్తులు మేడారం జాతరకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగబోతుందని తెలిపారు."ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు జాతరకు హాజరవుతారని అంచనా వేస్తున్నాం. తదనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించాం. పండుగను సజావుగా విజయవంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి బాధ్యత తీసుకోవాలి. నిబద్ధతతో పని చేయాలని సూచిస్తున్నాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.మరుగుదొడ్ల సంఖ్యను పెంచడం, తగినంత తాగునీరు అందించడం, రవాణా సౌకర్యాలను బలోపేతం చేయడం, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. జాతర సంబంధిత సమాచారం కోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ మరియు క్యూఆర్ కోడ్తో పాటు ప్రత్యేక లోగో మరియు వీడియోలను కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని వివరించారు.ఈ జాతర కోసం 21 విభాగాలకు చెందిన 42,000 మందికి పైగా అధికారులు, సిబ్బందితో పాటు 2,000 మంది గిరిజన యువ వాలంటీర్లను నియమించామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.మరోవైపు ఈ జాతర కోసం ఏపీ, తెలంగాణ మాత్రమే కాకుండా ఒడిశా, ఛత్తీస్ ఘడ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం 3,495 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని?.. ఈసారి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టింది.భక్తుల రద్దీ అంచనాలకు మించి మరీ ఎక్కువగా ఉంటే? మరిన్ని బస్సులు నడిపే విధంగా ఆర్టీసీ ప్లాన్ చేస్తోంది.ఇక ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీకి 50 శాతం అదనపు మొత్తాన్ని జోడించి వసూలు చేస్తారు. ప్రత్యేక పండుగలు, జాతరలు, ఇతర ఉత్సవాల సమయంలో నడిపే ప్రత్యేక బస్సుల్లో 50 శాతం వరకు చార్జీలు పెంచుకునేందుకు ఆర్టీసీకి అనుమతి ఉంది. ఇదే నిర్ణయం మేడారం ప్రత్యేక బస్సులకు వర్తించనుంది.ఇక మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా మాస్టర్ కంట్రోల్ రూమ్ తో పాటు హెల్ప్ డెస్క్ లు కూడా ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 08717 ? 243055, 9491935321, 9493416719, 7382760241, 7382906844 హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదింవచ్చని ములుగు జిల్లా కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

## 10 కార్పొరేషన్లు.
## జనరల్ 1,మహిళలు 4
## ఎస్సీ, ఎస్టీ 2, బీసీలు 3

హైదరాబాద్, జనవరి 15, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారయ్యాయి. రాష్ట్రంలోని 10 నగరపాలక సంస్థలు, 121 పురపాలక సంఘాలకు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసింది. మార్గదర్శకాలను కూడా ప్రకటిస్తూ?ఉత్తర్వులు జారీ చేసింది.మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే రాజ్యాంగ మార్గదర్శకాలకు లోబడే రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జీహెచ్ఎంసీ సహా రాష్ట్రంలోని మొత్తం 10 కార్పొరేషన్లలో ఎస్సీ, ఎస్టీలకు ఒక్కొక్కటి చొప్పున ఖరారయ్యాయి. ఇక అన్ రిజర్వుడ్ కోటాలో మహిళకు 4, జనరల్ కు ఒక స్థానం ఖరారైంది. ఇక బీసీలకు మూడు (జనరల్ 2, మహిళలకు 1) కేటాయించారు.మరోవైపు రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రిజర్వేషన్లను కూడా ఖరారు చేశారు. ఎస్సీలకు 17 (జనరల్-9, మహిళలు-8), ఎస్టీలకు ఐదు సీట్లు (జనరల్-3, మహిళలు-2), బీసీలకు 38 స్థానాలు (జనరల్-19,మహిళలు-19), మహిళలకు 31 స్థానాలు, అన్ రిజర్వుడ్ స్థానాలు 30 ఖరారయ్యాయి.రిజర్వేషన్ల కోసం 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే(ఎస్ఈఈఈపీసీ) ప్రకారం ఉన్న గణాంకాలను ప్రాతిపదికగా తీసుకుంటారు. బీసీ రిజర్వేషన్లను డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు నిర్ణయిస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విభాగాల్లోని మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు కేటాయిస్తారు.రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికలు సంఘం ఏర్పాట్లపై దష్టిపెట్టింది. ఇటీవలనే మున్సిపల్ ఎన్నికల కోసం వార్డులవారీగా ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు ఈసీ ప్రకటించింది.ఇందులో 25,62,369 మంది పురుష ఓటర్లు, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉండగా.. 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాలు చూస్తే.. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉన్నారు. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలోనూ ఓటర్లు ఎక్కువగానే ఉన్నారు. 1,08,848 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 56,664 మంది మహిళలు ఉన్నారు.

# కవిత స్థానంలో అజారుద్దీన్...



హైదరాబాద్, జనవరి 15 కవిత ఎమ్మెల్సీకి రాజీనామా చేయడం, ఎట్టకేలకు అది ఆమోదం పొందడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆ స్థానంపై పడింది. నిజామాబాద్ స్థానిక సంస్థల నుంచి కవిత ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే ఇప్పుడు ఆ స్థానం నుంచి ఎవరు బరిలోకి దిగుతారు, ఎవరు గెలుస్తారనే దానిపై తెలంగాణలో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే అనూహ్యంగా ఆ స్థానం నుంచి ఇటీవలే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మహ్మద్ అజారుద్దీన్ బరిలోకి దిగే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజీనామాతో ఖాళీ అయిన ఈ స్థానంలో, మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌ను బరిలోకి దింపే దిశగా కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. అజారుద్దీన్ తన మంత్రి పదవిని కాపాడుకోవాలంటే ఏప్రిల్ నెలాఖరులోగా ఏదో ఒక సభకు ఎన్నికవ్వాల్సి ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. గత ఏడాది అక్టోబరు 31న రాష్ట్ర మంత్రివర్గంలోకి అజారుద్దీన్ చేరారు. భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం, చట్టసభ సభ్యుడు కాకుండా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వ్యక్తి ఆరు నెలల లోపు అంటే ఏప్రిల్ 30 నాటికి అసెంబ్లీ లేదా కౌన్సిల్‌కు ఎన్నికవ్వాలి. వాస్తవానికి ఆయనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా పంపాలని ప్రభుత్వం భావించింది. అయితే, గవర్నర్ కోటా నియామకాలపై గతంలో ఉన్న వివాదాలు, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల కారణంగా రాజ్‌భవన్ నుంచి ఆమోదం లభించలేదు. దీంతో కాలయాపన చేయకుండా, ఎన్నిక ద్వారానే ఆయనను చట్టసభకు పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది.కవిత రాజీనామాతో ఏర్పడిన ఖాళీ అజారుద్దీన్‌కు వరంగా మారే అవకాశం ఉంది. గాంధీభవన్‌లో జరిగిన తాజా చర్చల ప్రకారం.. నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా నుంచే ఆయనను పోటీ చేయించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినప్పటికీ, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో ఓటర్ల జాబితా సిద్ధం చేస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకుంటుందని, తద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అజారుద్దీన్ విజయం సులభమవుతుందని పార్టీ విశ్లేషిస్తోంది. ఏప్రిల్ నెలాఖరులోగా ప్రక్రియ పూర్తి చేయాలంటే, మున్సిపల్ ఎన్నికల ముగిసిన వెంటనే ఉప ఎన్నిక నోటిఫికేషన్ వచ్చేలా ప్రభుత్వం పావులు కదుపుతోంది.నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ బలం పెంచుకునేందుకు ఈ ఎన్నిక ఒక వేదికగా మారనుంది. అయితే, ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ కేడర్ బలంగా ఉండటం, బీజేపీ ఎంపీ అరవింద్ వంటి నేతల ప్రభావం ఉండటంతో ఈ పోరు ఆసక్తికరంగా మారనుంది. అజారుద్దీన్ వంటి జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న నేత బరిలో ఉంటే, ఇతర పార్టీలు కూడా గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఆలస్యమైనా, కేవలం మున్సిపల్ ఓటర్లతోనే ఈ ఉప ఎన్నికను నిర్వహించే వెసులుబాటుపై ప్రభుత్వం న్యాయ సలహాలు తీసుకుంటోంది.మంత్రి అజారుద్దీన్‌కు ఇది పరీక్షా కాలమే అని చెప్పాలి. అటు గవర్నర్ కోటాపై సందిగ్ధత, ఇటు రాజ్యాంగ గడువు సమీపిస్తుండటంతో నిజామాబాద్ ఎమ్మెల్సీ సీటే ఆయనకు ఇప్పుడు ఏకైక మార్గంగా కనిపిస్తోంది. ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో జాప్యం జరిగితే, మంత్రి పదవికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అందుకే, మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే నిజామాబాద్ ఉప ఎన్నిక నిర్వహించేలా కాంగ్రెస్ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పని చేస్తోంది.

# మై మేడారం.. వాట్సాప్...

వరంగల్, జనవరి 15, సారలమ్మ దర్శనానికి వచ్చేవారికి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై మీ చేతిలోనే సమాచారం ఉండనుంది. మై మేడారం వాట్సాప్ చాట్‌బాట్, యాప్, వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.మేడారం జాతరకు హాజరయ్యే భక్తుల సౌలభ్యం కోసం ప్రభుత్వం టెక్నాలజీని ఉపయోగిస్తోంది. భక్తులు వెంటనే నమ్మదగిన సమాచారాన్ని అందించే లక్ష్యంతో మై మేడారం వాట్సాప్ చాట్‌బాట్ సేవను ప్రారంభించారు అధికారులు. 7658912300కు మెసేజ్ పంపడం ద్వారా భక్తులు రూట్లు, ట్రాఫిక్ అప్డేట్స్, వైద్య శిబిరాల సమాచారం, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు, ఫిర్యాదు డెస్క్, తప్పిపోయిన వ్యక్తుల వివరాలు వంటి అనేక రకాల ముఖ్యమైన సేవలను పొందవచ్చు. చాట్‌బాట్ యూజర్ ఫ్రెండ్లీగా తయారు చేశారు.

భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా రియల్-టైమ్ సహాయం పొందేందుకు వీలు కల్పిస్తుంది.రెండేళ్లకు ఒకసారి జరిగే గిరిజన పండుగ సందర్భంగా మేడారం సందర్శించే లక్షలాది మంది భక్తుల భద్రత, సౌకర్యాన్ని నిర్ధారించడానికి, జనసమూహ నిర్వహణను మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే ప్రయత్నాలలో ఇది భాగం. ఈ సేవ భక్తులు తమ ప్రయాణాన్ని మెరుగ్గా ప్లాన్ చేసుకోవడానికి, అత్యవసర పరిస్థితులు లేదా ఫిర్యాదులకు వెంటనే స్పందించడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు. మై మేడారం వాట్సాప్ చాట్‌బాట్, మేడారం జాతర అనుభవాన్ని భక్తులందరికీ సురక్షితమైన, సజావుగా, ఇబ్బంది లేకుండా అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.భక్తులు రూట్ మ్యాప్స్, పార్కింగ్, ఇతర సౌకర్యాల కోసం ఇబ్బంది పడకుండా మేడారం జాతర పేరుతో యాప్‌ను, ఫ్తబిబిజూబ:// ఎవటజీటీజీఎటీజీబిష్ట్ర జీటీజీ2026.ఇనీఎ పేరుతో వెబ్‌సైట్‌ను రూపొందించారు. ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో భక్తులకు అవసరమైన సమాచారం ఉంటుంది. వెబ్‌సై_ట్‌లో కావాల్సిన సమాచారం దొరుకు తుంది. మంచినీటి కేంద్రాలు, టాయిలెట్ బ్లాక్స్, స్నానఘట్టాలు ఎక్కడెక్కడ ఉన్నాయో.. గూగుల్ మ్యాప్ లొకేషన్‌తోపాటు మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.ఈ ప్లాట్‌ఫామ్స్ ద్వారా.. జాతరలో ఎవరైనా తప్పిపోతే.. వెంటనే రిపోర్ట్ చేసే సిస్టమ్, ఇతర సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. మేడారం జాతర చరిత్ర, అమ్మవార్ల విశిష్టతను కూడా ఇందులో పెట్టారు. భక్తులు ఈ సాంకేతిక సేవలను వినియోగించుకుని, ఎలాంటి ఇబ్బందులు పడకుండా వనదేవతలను దర్శనం చేసుకోవాలని అధికారులు కోరారు.

అందుబాటులోకి సర్వీసులు

ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ మేడారం జాతర జరగనుంది. అయితే ఇప్పటికే చాలా మంది మేడారానికి వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో భక్తుల మరింత పెరగనుంది. ఏపీ, తెలంగాణ మాత్రమే కాకుండా ఒడిశా, ఛత్తీస్ ఘడ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం 3,495 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని?.. ఈసారి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టింది.భక్తుల రద్దీ అంచనాలకు మించి మరీ ఎక్కువగా ఉంటే? మరిన్ని బస్సులు నడిపే విధంగా ఆర్టీసీ ప్లాన్ చేస్తోంది.ఇక ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీకి 50 శాతం అదనపు మొత్తాన్ని జోడించి వసూలు చేస్తారు. ప్రత్యేక పండుగలు, జాతరలు, ఇతర ఉత్సవాల సమయంలో నడిపే ప్రత్యేక బస్సుల్లో 50 శాతం వరకు చార్జీలు పెంచుకునేందుకు ఆర్టీసీకి అనుమతి ఉంది. ఇదే నిర్ణయం మేడారం ప్రత్యేక బస్సులకు వర్తించనుంది.ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మీ స్కీమ్ కింద మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుంది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల నుంచి భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో?. ఆయా జిల్లాల నుంచి ఎక్కువగా బస్సులు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది.మరోవైపు మేడారంలో కూడా తాత్కాలిక బస్ స్టాండులను ఆర్టీసీ ఏర్పాటు చేసింది. క్యూలైన్లు, టికెట్ల కౌంటర్, పార్కింగ్ స్థలాలు, క్యాంటీన్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకవస్తోంది. కమాండ్ కంట్రోల్ రూం, తాత్కాలిక మరుగుదొడ్లు, తదితర ఏర్పాట్లు చేస్తున్నారు. బస్టాండ్ పనులు ఇప్పటికే కొనసాగుతుండగా?. ఈనెల 23న ప్రారంభించనున్నారు.

మేడారం మహాజాతర - ముఖ్యమైన తేదీలు

జనవరి 21 - మండమెలిగే పండుగ

జనవరి 27 - మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు మేడారానికి పయనం. ఇదే రోజు తాడ్వాయి మండలంలో కన్నెపల్లి నుంచి జంపన్న బయలుదేరి మేడారం గద్దెకు చేరుకుంటారు

జనవరి 28 - కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత, ఏటూరునాగారం మండలంలో గల కొండాయి నుంచి గోవిందరాజులు, మహబూబాబాద్ జిల్లా నుంచి బయలుదేరిన పగిడిద్దరాజులు గద్దెకు చేరుకుంటారు

జనవరి 29 - వనదేవత సమ్మక్క చిలుకలగుట్ట నుంచి బయలుదేరి గద్దెపైకి చేరుకుంటారు

జనవరి 30 - భక్తులు ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లిస్తారు

జనవరి 31 - దేవతల వన ప్రవేశం

# తగ్గుతున్న చలి పెరుగుతున్న వేడి

హైదరాబాద్, జనవరి 15, రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత తగ్గింది. గడిచిన రెండు రోజుల పాటు నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే? రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వివరాల ప్రకారం? చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతల నమోదులో గణనీయమైన మార్పులు కనిపించాయి. సాధారణం కంటే 2 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగాయి.గత కొద్ది రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని వాతావరణ శాస్త్రవేత శ్రీనివాసరావు తెలిపారు. చాలా చోట్ల సాధారణం కంటే 2 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో శీతలగాలుల పరిస్థితి తగ్గిందన్నారు. గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని వివరించారు." ఈశాన్య మరియు ఉత్తర దిశ నుంచి తూర్పు మరియు ఆగ్నేయ దిశకు గాలులు వీయటమే ఈ మార్పునకు కారణం. రాత్రి ఉష్ణోగ్రతలు 4 నుంచి 5 డిగ్రీలు పెరిగాయి. మిగిలిన వారంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలో ఉండే అవకాశం ఉంది. రానున్న 3-4 రోజుల్లో హైదరాబాద్ నగరంలో ఉష్ణోగ్రతల్లో కూడా మార్పులుండే అవకాశాలు ఉన్నాయి" అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరాల ప్రకారం... రాష్ట్రంలో పూర్తిగా పొడి వాతావరణం ఉండే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవు. ఈ వారమంతా కూడా ఇదే మాదిరి వాతావరణ పరిస్థితులుంటాయి.

# ఐయామ్ ఏ డిస్కో డ్యాన్సర్ అంటూ స్టెప్స్ వేసిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంక్రాంతి పండుగ సందర్భంగా సంగారెడ్డిలోని రామ్ నగర్ లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సరదాగా గడిపారు,టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి,కార్యకర్తలతో కైట్ ఫెస్టివల్ నిర్వహించారు, దాలు అన్ని పక్కన పెట్టీ తన భార్య నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆహ్లాదకరమైన పాటలకు స్టెప్స్ వేస్తూ మిత్రులతో కార్యకర్తలతో సంక్రాంతి పండుగను ఎంజాయ్ చేశారు,ఐయామ్ డిస్కో డ్యాన్సర్ పాటకు తన భార్య నిర్మలతో జగ్గారెడ్డి స్టెప్స్ వేస్తుంటే కార్యకర్తలు వారి మిత్రులు కేరింతలు కొట్టారు,అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రతి





సంవత్సరం మాదిరిగానే రామ్ మందిరం వద్ద మిత్రులతో కలసి పాటలు పెట్టుకుని డాన్స్ చేస్తూ పతంగులు ఎగరవేస్తూ సంక్రాంతి పండుగ చాలా సంతోషంగా జరుపుకుంటాము, పండుగకు ముందు వారం రోజుల నుండి ఈ కోలాహలం మొదలు అవుతుంది, ప్రతి ఇంట్లో పిండి పదార్థాలు వండుకొని కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకుంటారు, పతంగి ఎగరవేయటం కూడా ఒక రాజకీయం లాగానే ఉంటది డీల్ వదిలి కించ్ కట్ చేస్తుంటే రాజకీయంలో కూడా కొన్ని వదిలినట్లు వదిలి సడలిపోకుండా చూసుకుంటాం అంటూ సరదాగా అన్నారు,

# సొంత డబ్బులతో బోర్లు వేయించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/పట్టణంలోని 2వ వార్డు శివపురి కాలనీలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత నిధులతో 5 బోర్లు వేయించారు,ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ శివపూరు కాలనీలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కోవడం జరుగుతుందని, వేసవికాలంలో నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంటుందని, వార్డులోని ప్రజల నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని తన సొంత డబ్బులతో 5 బోర్లు, 7 లక్షల 50 వేల రూపాయలతో వేయిస్తున్నానని, ఇక నుండి శివపూర్ కాలనీ ప్రజలు నీటి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ముఖ్యంగా తన వార్డులోని సోదరీమణుల నీటి కష్టాలను తొలగించడానికై బోర్లు వేయించడం జరుగుతుందన్నారు,వార్డులోని ప్రజలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత డబ్బులతో బోర్లు వేయించడం చాలా సంతోషకరమన్నారు,ఇక నుండి మాకు నీటి సమస్య తొలగిపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో మనీ, లాజర్, రాహుల్, అశోక్, మనయ్య, షేక్ పాషా,యాదగిరి,తాయర్, జీవన్, నరసింహ, జగతి, రాము,కృష్ణ, సంపత్, శేఖర్, సామెల్,చంద్రయ్య,యాదయ్య, అనిల్ గౌడ్, రాజు, వరుణ్,లక్ష్మయ్య,మల్లేశం గౌడ్,ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన కోసం కేరళ తరహా సర్వే

అదిలాబాద్, జనవరి 15 రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక విప్లవాత్మక అడుగు వేసింది. రాష్ట్రంలోని అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి, వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి కేరళ రాష్ట్రంలో విజయవంతమైన నమూనాను తెలంగాణలో అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ ప్రతిష్టాత్మక బాధ్యతను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థకు అప్పగించగా, ఇప్పటికే దీనికి సంబంధించిన విధివిధానాలు సిద్ధమయ్యాయి. తెలంగాణ సమ్మిళిత జీవనోపాధుల కార్యక్రమం కింద ఇప్పటికే ఒక పైలట్ ప్రాజెక్టును ప్రభుత్వం నిర్వహించింది. ఐదు జిల్లాల పరిధిలోని ఎనిమిది మండలాల్లో చేపట్టిన ఈ ప్రాథమిక సర్వేలో సుమారు 8వేల నిరుపేద కుటుంబాలను గుర్తించినట్టు సమాచారం. ఈ ఫలితాల ఆధారంగా, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ అత్యంత నిరుపేదలను గుర్తించేందుకు ఒక సమగ్ర ప్రణాళికను సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం కోసం పంపించారు. ఈ సర్వే గతంలో జరిగిన సర్వేల కంటే భిన్నంగా ఉండబోతోంది. కేవలం గణాంకాలతో కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రక్రియ జరగనుంది. ప్రతి గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు కాలినడకన ప్రతి వీధిని సందర్శిస్తారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ చిత్ర పటాన్ని రూపొందిస్తారు. ఈ పటంలో పక్కా ఇళ్లు, కచ్చా ఇళ్లు, గుడిసెల బొమ్మలు గీస్తారు. ఏ ఇంట్లో ఎవరు ఉన్నారు. వారి సామాజిక స్థితిగతులు ఏంటి అనేది కార్డులపై రాసి ఆయా ఇళ్ల బొమ్మలపై ఉంచుతారు. స్థానికులందరి సమక్షంలో చర్చించి, అత్యంత పేద కుటుంబాల ప్రాథమిక జాబితాను సిద్ధం చేస్తారు. అనంతరం సదరు కుటుంబాల వద్దకు నేరుగా వెళ్లి పూర్తి వివరాలు సేకరిస్తారు. ఈ ప్రక్రియను 2011 జనాభా లెక్కలు, సమగ్ర కుటుంబ సర్వే వివరాలను కూడా ప్రామాణికంగా తీసుకుంటారు. అనర్హులకు చోటు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కఠినమైన ధ్రువీకరణ ప్రక్రియను రూపొందించింది. గ్రామస్థాయి జాబితాను మండల సమాఖ్యకు పంపిస్తారు. అక్కడి నుంచి నలుగురు ప్రతినిధులు వచ్చి ఇళ్లను స్వయంగా తనిఖీ చేస్తారు. కుటుంబ ఆదాయం, ఆహార భద్రత, జీవన స్థితిగతులను పరిశీలిస్తారు. ఈ జాబితాను ఎంపీడీవోలు పరిశీలించిన తర్వాత, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు అందజేస్తారు. చివరగా జిల్లా కలెక్టర్ దీనిని అధికారికంగా ప్రకటిస్తారు. ఎవరైనా అర్హులు జాబితాలో లేకపోయినా లేదా అనర్హులు చేరినా రాతపూర్వకంగా ఫిర్యాదు చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, ఆదిమ తెగలైన చెంచు, కోలం, జోగిని కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. వీళ్లతోపాటు సొంత ఇల్లు, లేదా స్థలం లేని వారు, మట్టి గోడలున్న ఒకే గది ఇంట్లో నివసించే వారు కూడా అర్హులు. సాగు భూమి లేనివారు, రోజు వారీ కూలీపై ఆధారపడేవాళ్లు. వితంతువులు, విడిపోయిన మహిళలు, ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, చెత్త సేకరించవారు. పారిశుద్ధ్య కార్మికులు, క్యాన్సర్ లేదా టీబీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవాళ్లు కూడా ఈ పథకానికి అర్హులు. దివ్యాంగులు ఉన్న కుటుంబాలు, బాలకార్మికులు ఉన్న నిరుపేద కుటుంబాలు కూడా అర్హులని ప్రభుత్వం వెల్లడించింది.సర్వేలో పారదర్శకత కోసం ప్రభుత్వం కొన్ని కఠినమైన పరిమితులను విధించింది. కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉన్న , నెలకు పదివేల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వారు అన్హరులు. ఆదాయపు పన్ను చెల్లించే వారు, కారు, ట్రాక్టర్, జీపు వంటి వాహనాలు ఉన్న వారు ఈ జాబితాలోకి రారు. 2.5 ఎకరాల కంటే ఎక్కువ మాగాణి భూమి ఉన్న వారిని, బోరు బావి సౌకర్యం ఉన్న వారిని పథకం నుంచి మినహాయించారు. బ్యాంకుల్లో యాభై వేల కంటే ఎక్కువ రుణం కలిగిన ఉన్న వారు కూడా దీనికి అనర్హులని సెర్ప్ ప్రకటించింది

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని పతంగులు ఎగరావేసి సందడి చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతిని గుర్తు చేసే పండుగ అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలందరూ కలిసి ఆనందంగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. పండుగులను రాజకీయం చేయడం సారికదాని అన్నారు,కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.



# రైల్వే జోన్ లో ఉద్యోగుల కేటాయింపు

విశాఖపట్టణం, జనవరి 15, ఉత్తరాంధ్ర వాసులకు మరో శుభవార్త అందింది. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. ఈ రైల్వే జోన్ కార్యాలయాల్లో పని చేసేందుకు 959 మంది ఉద్యోగులను బదిలీ చేయాలని.. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, విశాఖ రైల్వే జోన్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఉత్తరాంధ్ర వాసుల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఇటీవల తెర పడిన విషయం తెలిసిందే. జనవరి 4న విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయం ట్రయల్ రన్ విజయవంతమైంది. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు.. ఇతర అధికారులు ఢిల్లీ నుంచి వచ్చిన తొలి విమానంలో భోగాపురం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర వాసులకు మరో శుభవార్త అందింది. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి కీలక ముందడుగు పడింది.కాగా, ఈ రైల్వే జోన్ కార్యాలయాల నిర్వహణ కోసం రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా ఈ కార్యాలయాలకు అవసరమైన ఉద్యోగులను కేటాయించాలని భావించింది. తాజాగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్‌లో పని చేసేందుకు 959 మంది ఉద్యోగులను బదిలీ చేయాలని రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, సౌత్ కోస్టల్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఉత్తరాంధ్రలో రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ బదిలీలను చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

చకచకా పనులు..

మరోవైపు, విశాఖపట్నంలో సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆఫీసులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఉద్యోగావకాశాలు పెరగడమే కాకుండా, రైల్వే సేవలు మరింత మెరుగుపడతాయని స్థానికులు ఆశిస్తున్నారు.2025 జూన్‌లో విశాఖపట్నం కేంద్రంగా దక్షిణకోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వాల్తేర్ డివిజన్‌ను విశాఖపట్నం రైల్వే డివిజన్‌గా మార్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం పోస్ట్ ఫ్యాక్టో అప్రూవల్ ఇచ్చినట్లు అప్పుడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు తెలిపారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు కారణంగా రైల్వే కార్యకలాపాలు, అనుసంధానం పెరుగుతుందని అన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి




కోరుట్ల, రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అని కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పేర్కొన్నారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆటో యూనియన్ వద్ద ఆటో డ్రైవర్ల కు రోడ్డు భద్రతలపై ఎస్సై చిరంజీవి అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేదా సీట్బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు.ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్బెల్ట్ వినియోగించాలని, వేగ పరిమితులను గౌరవించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఇది కేవలం నినాదం మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం అన్నారు. మన చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు అపారమైన నష్టం కలిగించవచ్చని, కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మునగాకులో అనేక ఔషధ గుణాలు



హైదరాబాద్ జనవరి 13 ;కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు. అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

మునగాకుల పొడి..మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.మునగాకులు..మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.లాభాలు..మునగాకుల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మునగాకుల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది. ఈ ఆకుల్లోని మెగ్నిషియం కండరాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో కండరాల నొప్పులు తగ్గిపోతాయి.

రాత్రి పూట పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. మునగాకుల్లో క్వర్సెటిన్, క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# బీట్‌రూట్‌తో ఎన్ని లాభాలో.. తెలిస్తే అస్సలు వదలరు..

బీట్‌రూట్ సర్వరోగ నివారిణి అంటారు. ప్రతిరోజూ ఒక గ్లాస్ బీట్‌రూట్ జ్యూస్ తాగితే జీర్ణక్రియ మెరుగవుతుంది. అద్భుతమైన పోషకాలు లభిస్తాయి.

ముదురు ఎరుపు రంగులో ఉండే ఒక దుంప కూరగాయ. ఇది పోషకాల(Nutrients)తో నిండి ఉంటుంది. ఇందులో విటమిన్ సి, ఫోలెట్, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు(Antioxidants) పుష్కలంగా ఉంటాయి. రోజూ ఒక గ్లాసు బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో లాభం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

1. రక్త హీనతకు విరుగుడు(Anemia Prevention):

బీట్‌రూట్‌లో ఐరన్ (Iron) పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని పెంచి, హిమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరుస్తుంది. రక్త హీనతతో బాధపడేవారికి ఇది గొప్ప వరం అనొచ్చు.

2. బీపీ నియంత్రణ (Controls Blood Pressure):

ఇందులో ఉండే సహజసిద్ధమైన నైట్రేట్లు శరీరంలో చేరాక 'నైట్రిక్ ఆక్సైడ్'గా మారుతాయి. ఇది రక్తనాళాలను వెడల్పు చేసి, రక్త ప్రసరణను సులభతరం చేస్తాయి. తద్వారా అధిక రక్తపోటు (ఎఅస్త్రష్ట్ర ధీూ) తగ్గుతుంది.

3. స్టామినా పెరుగుతుంది (Boosts Stamina):

ప్రతిరోజూ వ్యాయామం చేసేవారు, జిమ్ కి వెళ్లేవారు జ్యూస్ తాగితే శరీరానికి ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. ఇది త్వరగా అలసిపోకుండా చూస్తుంది, శక్తిని పెంచుతుంది.

4. గుండె ఆరోగ్యానికి (Heart Health):

బీట్‌రూట్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండెపోటు (Heart Attack) రాకుండా కాపాడుతుంది.

5. మెరిసే చర్మం (Glowing Skin):

బీట్‌రూట్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీని వల్ల ముఖంపై మొటిమలు తగ్గి ప్రకాశవంతంగా, అందంగా మారుతుంది. దీనిలో విటమిన్-సి చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది.

6. జీర్ణక్రియ మెరుగుపడుతుంది (Improves Digestion):

ఇందులో ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. మలబద్ధకం(Constipation) సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

7. నొప్పులను తగ్గిస్తుంది:

బీట్‌రూట్ లో బీటాలైన్లు ఉంటాయి. ఇవి శక్తవంతమైన యాంటీఆక్సిడెంట్ల లక్షణాలు కలిగిఉంటాయి. ఇది ఎలాంటి నొప్పులనైనా ఇట్టే తగ్గిస్తాయి.

8 కాలేయ ఆరోగ్యం (Liver health):

ఇది కాలేయ ఆరోగ్యానికి ఎంతో సహాయపడుతుంది. బీటాలైన్లు అధిక కొవ్వు పేరుకుపోవడానికి నివారిస్తాయి. బీట్ రూట్




జ్యూస్ తాగటం వల్ల హానికరమైన కొవ్వు పేరుకుపోకుండా మెరుగుపరుస్తుంది.

## క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ "కటాలన్" మాస్ అవతార్‌తో సెకండ్ షాకింగ్ లుక్ రిలీజ్, మే 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్



క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ నిర్మించిన గ్రాండ్ యాక్షన్ థ్రిల్లర్ 'కట్టాలన్' సెకండ్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఫస్ట్ లుక్ తర్వాత, రెండవ లుక్ మరింతగా ఆశ్చర్యపరిచేలా రూపొందించారు. ఏనుగుల వేట నుండి ప్రేరణ పొందిన ఉత్కంఠభరితమైన మాస్ యాక్షన్‌ను సూచిస్తూ, ఈ పోస్టర్ మలయాళ సినిమా చరిత్రలో మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో ఆంటోనీ వర్గీస్‌ను పరిచయం చేస్తుంది. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే, ఆంటోనీ వర్గీస్‌ను ఫస్ట్ లుక్‌లోనూ, తాజాగా విడుదలైన సెకండ్ లుక్‌లోనూ పవర్ ఫుల్ లుక్‌లో చూపించారు.

మలయాళ సినిమా చరిత్రలోనే బిగ్గెస్ట్ రిలీజ్ గా నిలవనున్న 'కటాలన్', మే 14, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రానికి నూతన దర్శకుడు పాల్ జార్జ్ దర్శకత్వం వహించారు. షరీఫ్ మహమ్మద్ నిర్మించిన పాన్-ఇండియన్ బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ 'మార్కో' తర్వాత క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నుండి వస్తున్న మూవీ. మాస్ అప్పీల్ , యాక్షన్ పరంగా ఈ సినిమా 'మార్కో'ను అధిగమించాలని లక్ష్యంగా పెట్టుకుందని పోస్టర్లు సూచిస్తున్నాయి.

ఈ చిత్రం మొదటి టీజర్ జనవరి 16న విడుదల కానుంది. 'కటాలన్' ఇప్పటికే మలయాళ సినిమా చరిత్రలోనే అతిపెద్ద ఓవర్సీస్ డీల్స్‌లో దక్కించుకుందని, షూటింగ్ పూర్తి కాకముందే అనేక ప్రీ-రిలీజ్ రికార్డులను బద్దలు కొట్టింది . ఫార్స్ ఫిల్మ్స్‌తో కలిసి, 'కటాలన్' ఒక మలయాళ చిత్రానికి ఇప్పటివరకు ఎన్నడూ లేని అతిపెద్ద ఓవర్సీస్ రిలీజ్ కోసం సిద్ధమవుతోంది.యాక్షన్ సన్నివేశాలను థాయ్‌లాండ్‌లో, ఓంగ్-బాక్ సిరీస్‌తో సహా అంతర్జాతీయ యాక్షన్ థ్రిల్లర్లకు ప్రసిద్ధి చెందిన ప్రపంచ ప్రఖ్యాత యాక్షన్ డైరెక్టర్ కేచా ఖంఫక్డీ, అతని బృందం ఆధ్వర్యంలో చిత్రీకరించారు. ఓంగ్-బాక్ సిరీస్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన "పాంగ్" అనే ఏనుగు కూడా ఈ సినిమాలో కనిపించనుంది.ఈ చిత్రానికి సంగీతాన్ని కాంతార, మహారాజ వంటి బ్లాక్‌బస్టర్‌లతో దక్షిణ భారతదేశం అంతటా సంచలనం సృష్టించిన బి. అజనీష్ లోక్‌నాథ్ అందించారు. పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌గా రూపొందించిన ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు.ఈ చిత్రంలో దుషారా విజయన్ కథానాయికగా నటిస్తున్నారు. తెలుగు నటుడు సునీల్ (పుష్ప, జైలర్ 2 ఫేమ్), కబీర్ దుహాన్ సింగ్ (మార్కో), రాపర్ బేబీ జీన్, రాజ్ తిరందాసు (పుష్ప ఫేమ్), బాలీవుడ్ నటుడు పార్థ్ తివారి (కిల్ ఫేమ్), అలాగే మలయాళ సినీ నటులు జగదీష్, సిద్ధిక్, వ్లాగర్-సింగర్ హనాన్ షా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.కథ, స్క్రీన్‌ప్లేలను జోబీ వర్గీస్, పాల్ జార్జ్, జెరో జేకబ్ సంయుక్తంగా రాశారు. డైలాగ్స్‌ను ఉన్నీ ఆర్. రాశారు.కటాలన్ సినిమా మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

## 'మన శంకర వర ప్రసాద్ గారు' విజయాన్ని పురస్కరించుకుని మెగాస్టార్ చిరంజీవి గ్రాండ్ సక్సెస్ పార్టీ- వేడుకకు హాజరైన వెంకటేష్, రామ్ చరణ్, అనిల్ రావిపూడి, చిత్ర యూనిట్



మెగాస్టార్ చిరంజీవి మెగా ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు' అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం కేవలం రెండు రోజుల్లోనే రికార్డులను బద్దలు కొట్టి, సంచలనాత్మకంగా 100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 120 కోట్లు వసూలు చేసింది. ఇండియాలో దృఢమైన జోరును కొనసాగిస్తూ, ఉత్తర అమెరికాలో 2 మిలియన్ డాలర్ల మైలురాయికి చేరువవుతున్న తరుణంలో మెగాస్టార్ ఇంట్లో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని, చిరంజీవి తన హైదరాబాద్ నివాసంలో ఒక గ్రాండ్ పార్టీని ఇచ్చి, ఆ సాయంత్రాన్ని సంక్రాంతి వేడుకల కొనసాగింపుగా మార్చారు. తారల సందడితో కూడిన వేడుకకు రామ్ చరణ్, వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెలతో పాటు పలువురు హాజరయ్యారు.

ఈ వేడుకలు ఉత్సాహభరితమైన కేక్ కటింగ్ కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి, అనంతరం చిత్ర బృందం అద్భుతమైన విందులో పాల్గొంది. నవ్వులు, కృతజ్ఞతలు, ఆత్మీయ సంభాషణలతో వేడుక కన్నుల పండగలా సాగింది. సినిమా ఘన విజయానికి కారణమైన ప్రతి సభ్యుడికి చిరంజీవి స్వయంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ వేడుకను విజయోత్సవంగా మాత్రమే కాకుండా ముందస్తు భోగి, సంక్రాంతి సంబరాలుగా ఆనందంగా జరుపుకున్నారు. టీంలో కనిపించిన ఐక్యత, సినిమాకు లభిస్తున్న డ్రీమ్ రన్ కలిసి ఈ వేడుక మెగా మెమరబుల్ మూమెంట్ గా నిలిచింది.

# సంక్రాంతి సంబరాలు






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 15 జనవరి 2026**సంక్రాంతి సంబరాల సందర్భంగా పతంగులు ఎగుర వేయడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో ధూళిపాళ సీతారం, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, శ్రీనాథ్ గౌడ్, మహేష్, ఉసేన్, శ్రీనివాస్, శివా, తిరుపతి, చంద్ర శేఖర్, బాలకృష్ణ, ప్రశాంత్, అనిల్, ఆదర్శ్, శ్రీకర్, గంగాపురి, శంతన్న తది తరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు మానుకో, మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 15 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ , వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని మర్పల్లి మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ తెలిపారు ఆనాడు వికారాబాద్ శాసన సభ్యులుగా ఉన్నప్పుడు భూకబ్జాలు కాంట్రాక్టు ల దగ్గరకమిషన్లు ఎక్కించుడు దించుడు నీతిమాలిన రాజకీయం మానుకో లేదంటే జీవితంలో మళ్ళీ ఎమ్మెల్యే అవుతానని అనుకోవడం కలగా మిగిలిపోతావ్ ఇప్పటికైనా అనుచిత వ్యాఖ్యలు మానుకో ఇప్పటికే అయిపోలేదు ఎంపిటిసి జడ్పిటిసి మళ్లీ ఎమ్మెల్యేల ఎలక్షన్స్ వస్తాయి అప్పుడు ప్రజలు మీ భరతం పట్టడం పక్కా అని తెలిపారు సామాజిక వర్గాలకు న్యాయం చేయలేని నీవు నిక్కసూ గా మీ పార్టీలో పనిచేసే కార్యకర్తలను గుర్తించలేని నీవు మా కాంగ్రెస్ పార్టీ మీద విమర్శించే స్థాయి నీకు లేదు అని మర్పల్లి గ్రామ సర్పంచ్ రామేశ్వర్ తెలిపారు మర్పల్లి మండలంలో ముగ్గురు సర్పంచులు ఉన్న మేము ఈనాడు 26 గ్రామ సర్పంచులు గా ఎన్నిక కావడం ఇది ఆషామాషీ కాదు ఇప్పటికైనా గుర్తుంచుకో కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అందులో మా గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీర్వాదంతో ప్రతి పల్లెను అభివృద్ధి దిశగా నడిపిస్తామని సీనియర్ సర్పంచ్ మహమ్మద్,రఫీ యో దిన్ తెలిపారు,



ప్రశాంతంగా ఉన్న ప్రజల గుండెల్లో లేనిపోని మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు మాట్లాడుతున్నాడు మెతుకు ఆనంద్ అని బ్లాక్ టు అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల క్షేమం కోరే ప్రభుత్వం ప్రజలకు విన్నట్టు ఉండి ఇందిరమ్మ ఇల్లు ఉచిత కరెంటు ఉచిత బస్సు ఇలా అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు కాంగ్రెస్ పార్టీ చీమల దండు లాంటిది కాంగ్రెస్ కుటుంబం అనుకుంటే సాధించనిది ఏమీ లేదని తట్టుకునే శక్తి నీకు లేదని సభాముఖంగా తెలియజేస్తున్నామని తెలిపారు ప్రెస్ మీట్ కార్యక్రమంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ , బ్లాక్ టుఅధ్యక్షులు కృష్ణారెడ్డి ,సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు సలిముద్దీన్,, మహమ్మద్ గౌసోద్దీన్, ఉప్పరి నగేష్, దివాకర్, గోపాల్, పాండు, నూతన ఎన్నికైన సర్పంచులు , మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు,వార్డు మెంబర్లు పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు పత్రికా సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా మర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు

# పంచలింగాల్ ,క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు అందించిన మెతుకు ఆనంద్ పాన్సర్,యువ నాయకుడు శంకర్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 15 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా** మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో విజయవంతంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు అని పాన్సర్ కోహిర్ శంకర్ రెడ్డి తెలిపారు క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు మొదటి బహుమతి 21,111 మొదటి బహుమతి కట్టే పాడుతాండ కైవసం చేసుకుంది రెండో బహుమతి 11, 111 రూపాయలు మర్పల్లి టీం విజేతలకు అందించడం జరిగిందని తెలిపారు గెలుపు ఓటమి సర్వసాధారణం కానీ యువతలో లక్ష్యం పట్టుదల క్రమశిక్షణ ఉండాలని తెలిపారు మర్పల్లి మండలంలో రాజకీయంగా గాని విద్యావంతుల విషయంలో గాని క్రీడా రంగాల్లో గాని చాలా చురుగ్గా పట్టుదలతో క్రమశిక్షణగా యువత ముందంజలో ఉందని డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు కార్యక్రమంలో ప న్సర్ యువ నాయకుడు కోహిర్ శంకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బి మహేందర్, ముఖ్య అతిథులు డాక్టర్ మెతుకు ఆనంద్ శుభ ప్రద్ పటేల్ మాజీ జెడ్పిటిసి మధుకర్ మాజీ ఎంపిపి బట్టు రమేష్ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ సర్పంచ్ మండల అధ్యక్షులు పడమటి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పెద్దలు యువ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని యువ నాయకుడు కోహిర్ శంకర్ రెడ్డి తెలిపారు

## పిల్లిగుండ్ల, విద్యార్థులు క్రీడల పై ఆసక్తి కలిగి ఉండాలి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 15(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామం తరపున కనుమ శుభాకాంక్షలు తెలుపుతూ మా గ్రామంలోసంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లిగుండ్ల లో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది.పిల్లలకు ఆటలు ఆడించి వారికి శారీరకంగా ఉల్లాసంగా ఉండాలని ప్రోత్సహించడం జరిగింది,అలాగే గెలిచిన వారికి మెడల్స్, కప్పు ను ఇవ్వడం జరిగింది. ఈ పోటీలు దగ్గరగా ఉండి నిర్వహించి కప్పును, మోడల్స్ ను అందించడం చాలా సంతోషంగా ఉంది. పిల్లలు చాలా సంతోషం వ్యక్తం చేశారు అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆకుల భరత్ భూషన్ రెడ్డి తెలిపారు

# నా తోటి పాత్రికేయ మిత్రులందరికీ సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 15 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఈ నూతన సంవత్సరం 2026,బోగి,సంక్రాంతి, కనుమ, పండుగ,పర్వదినాన్ని పురస్కరించుకొని మా ప్రజాబలం, రిపోర్టర్స్ మిత్రులందరికీ,ముఖ్యంగా మా ప్రజాబలం యొక్క సీఈవో డాక్టర్,ఆర్పల్లి శ్రీనివాస్ వంజరి,సార్ కు మరియు నా మండల పాత్రికేయ మిత్రులకు అలాగే ఆందోల్ నియోజకవర్గం మగ్దూం మోహిద్దిన్,కమిటీ పాత్రికేయ నాతోటి మిత్రులకు, ఈ నూతన సం,2026,వ సంవత్సరలో వచ్చినటువంటి,బోగి, సంక్రాంతి,కనుమ,పండుగ సందర్భంగా, మీకందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరు, ఈ సంవత్సరంలో భోగభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీ తోటి పాత్రికేయుడు ప్రజాబలం, పేపర్,అందోల్ కానిస్టెన్సీ రిపోర్టర్ మీ ప్రకాష్....

## 26 వరకు దేగలకు చికెన్ పథకం

న్యూఢిల్లీ. జనవరి 15, (న్యూస్ పల్స్) గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే గొప్ప ఎయిర్ షో, ఫ్లైపాస్ట్ ను పూర్తిగా సురక్షితంగా నిర్వహించడానికి, ఢిల్లీ ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన వ్యూహాన్ని అనుసరించింది. రాజధానిలో జనవరి 26వ తేదీకి ముందు, వరుసగా ఏడు రోజుల పాటు, దేగలకు ప్రత్యేకంగా 'చికెన్ పార్టీ' నిర్వహిస్తోంది. విమానాలను పక్షుల తాకిడి నుంచి రక్షించడమే ఈ చికెన్ పార్టీ ముఖ్య లక్ష్యం. అంటే పక్షులు విమాలకు తగలడం వంటి ప్రమాదం నుంచి రక్షించేలా చర్యలు తీసుకుంటోంది. ప్రతి సంవత్సరం జనవరి 26న, భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, ఇతర విమానాలు ఢిల్లీ ఆకాశంలో అద్భుతమైన ఫ్లైపాస్ట్ చేస్తాయి. ఈ సమయంలో ఏదైనా పక్షి విమానానికి తగిలితే, పెద్ద ప్రమాదం జరగవచ్చు. ఈ ఊహించని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఢిల్లీ ప్రభుత్వం ఇప్పటికే విస్తృతమైన, జాగ్రత్తగా సన్నాహాలు ప్రారంభించింది.ప్రభుత్వ పథకం ప్రకారం, జనవరి 15 నుంచి జనవరి 26 వరకు, అంటే దాదాపు ఒక వారం కంటే ఎక్కువ సమయం పాటు, ఢిల్లీలోని 20 గుర్తించిన ప్రదేశాల్లో దేగలకు ఎముకలు లేని చికెన్ తినిపిస్తారు. దీని కోసం మొత్తం 1,275 కిలోల ఎముకలు లేని చికెన్ ఏర్పాటు చేశారు. అధికారుల ప్రకారం, దేగలకు నిర్ణీత ప్రదేశాలలో తగినంత ఆహారం లభించినప్పుడు, అవి విమాన మార్గం, అంటే ఎయిర్ కారిడార్ చుట్టూ తిరగవుసులభమైన పదాలలో చెప్పాలంటే, దేగలకు ఎయిర్ షో మార్గాలకు దూరంగా ఉన్న ప్రాంతాల్లో ఆహారం అందిస్తారు. దీనివల్ల దేగలు అదే ప్రాంతాల్లో తిరుగుతూ ఉంటాయి. ఆకాశంలో ఎగురుతున్న విమానాలకు దగ్గరగా వెళ్లవలసిన అవసరం ఉండదు. ఈ వ్యూహంతో, గణతంత్ర దినోత్సవం ఫ్లైపాస్ట్ ఎటువంటి ఆటంకాలు, ప్రమాదం లేకుండా విజయవంతంగా జరుగుతుంది.ఇలాంటి ఏర్పాట్లు చేయడం ఇదే మొదటిసారి కాదు. దేశంలో, ప్రపంచంలోని అనేక పెద్ద నగరాల్లో విమానాశ్రయాలు, ప్రత్యేక కార్యక్రమాల సమయంలో పక్షుల తాకిడిని నివారించడానికి ఇలాంటి చర్యలు తీసుకుంటారు. కొన్ని చోట్ల శబ్దం చేసే పరికరాలు ఏర్పాటు చేస్తారు, మరికొన్ని చోట్ల పక్షులకు పెట్టి వాటి కదలికలను నియంత్రిస్తారు. ఢిల్లీలో కూడా గతంలో గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇలాంటి ప్లాన్స్ వేశారు. ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత శాఖలు ప్రయాణికులు, పైలట్లు, దేశ భద్రతతో ఎటువంటి రాజీ పడకూడదని చెబుతున్నాయి. అందువల్ల, ప్రతి చిన్న, పెద్ద అడుగును పూర్తిగా ఆలోచించి తీసుకుంటున్నారు. దేగల ఈ 'చికెన్ పార్టీ' వినడానికి విచిత్రంగా అనిపించవచ్చు, కానీ దీని వెనుక ఉద్దేశం చాలా తీవ్రమైనది. అవసరం?దేశంలోనే అతిపెద్ద జాతీయ పండుగ సందర్భంగా జరిగే ఎయిర్ షోను పూర్తిగా సురక్షితంగా నిర్వహించడం. గణతంత్ర దినోత్సవం దగ్గర పడుతున్న కొద్దీ, ఢిల్లీలో భద్రత, సన్నాహాల స్థాయి మరింత పెరిగింది. జనవరి 26న జాతీయ వేడుక శాంతియుతంగా, గౌరవంగా, పూర్తి భద్రతతో జరుపుకునేలా నిఘా పెట్టారు.

# 3 రోజుల పాటు బ్యాంకుల బంద్

ముంబై, జనవరి 15 బ్యాంకు ఖాతాదారులకు బిగ్ అలర్ట్ .. ఈ నెల 25, 26, 27 తేదీల్లో వరుసగా మూడు రోజులు బ్యాంకులు క్లోజ్ కానున్నాయి. ఎందుకంటే వారంలో ఐదు రోజుల పని దినాలు మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ జనవరి 27న సమ్మెకు దిగనున్నారు. ఈ నేపథ్యంలో వాళ్లు విధులు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. దేశంలో ప్రస్తుతం, నెలలో రెండవ, నాల్గవ శనివారాలు మాత్రమే బ్యాంకులకు సెలవుల దినాలు అమలవుతున్నాయి. దీంతో నెలలో మిగిలిన శనివారాలను కూడా సెలవు దినాలుగా ప్రకటించాలని బ్యాంక్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.ఈ డిమాండ్ నేపథ్యంలోనే జనవరి 27న భారీ సమ్మెకు దిగేందుకు బ్యాంకు సంఘాలు సిద్ధమవుతున్నాయి. ఈ బ్యాంక్ సంఘాల నిర్ణయంతో మూడు రోజుల పాటు బ్యాంక్‌లు మూతబడనున్నాయి. జనవరి 25 ఆదివారం ఎలాగో బ్యాంకులకు సెలవు దినమే, ఇక 26న గణతంత్ర దినోత్సవం.. ఆరోజు కూడా బ్యాంకులు ఉండవు.. ఇక 27న బ్యాంక్ ఉద్యోగ సంఘాల సమ్మెతో కారణంగా బ్యాంక్‌లు క్లోజ్ అవ్వనున్నాయి. దీంతో వరుసగా మూడు రోజుల పాటు బ్యాంకులు మూసివేయబడతాయి. అయితే యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్‌లో మొత్తం తొమ్మిది ప్రధాన బ్యాంకులు ఉన్నాయి. ప్రభుత్వ బ్యాంకులతో పాటు, ప్రైవేట్ బ్యాంకుల ఉద్యోగులు కూడా ఇందులో ఉన్నారు.

# మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలి

## అవకాశం వచ్చినా రాకున్నా పార్టీ కోసం పని చేయాలి

## మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఆందోల్- జోగిపేట,లో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో, మునిసిపల్ చైర్మన్ పీఠాన్ని, దక్కించుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని, అందరికీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, సూచించారు, పట్టణంలో



జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి, ఆయన హాజరైన సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే ఆందోల్ -జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అనుసరించాల్సిన తీరుపై, ఆయన దిశ నిర్దేశం చేశారు, ఆందోల్ -జోగిపేట, మున్సిపల్ ఎన్నికల్లో, రెండవసారి బిఆర్ఎస్, జెండా ఎగురవేసేందుకు, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు, ప్రతి వార్డులో, కనీసం పోటీ చేసే, అభ్యర్థుల పేర్లను, ముగ్గురు నుంచి, 5, మంది పేర్లను, పరిశీలించాలని, ఏ సామాజిక వర్గానికి రిజర్వేషన్, వస్తుందో తెలియనందున, అభ్యర్థుల ఎంపిక పటిష్టంగా ఉండాలన్నారు, ఇప్పటికే పార్టీ అభ్యర్థుల ఎంపికపై, రహస్య సర్వే నిర్వహించడం, జరుగుతుందని, సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఇందులో తన ప్రమేయం ఏమీ ఉండదన్నారు, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నరహర రెడ్డి, మాట్లాడుతూ, పార్టీ ఇచ్చే ఏ కార్యక్రమానికైనా, కట్టుబడి పని చేయాలని పండగ ఉన్న పార్టీ పనిచేయాలని, చూయించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జైపాల్ రెడ్డి, నారాయణ పాల్గొన్నారు....

# గాలిపటాలను ఎగరవేస్తున్న క్రమంలో జాగ్రత్తలు పాటించాలి

## ఎస్ ఇటిక్యాల గ్రామ సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ముందుగా గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు, గ్రామ ప్రజలందరూ ఈ నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, గ్రామ ప్రజలందరూ భోగభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో,



సుఖ సంతోషాలతో ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా సంక్రాంతి పండగ సందర్భంగా, యువకులు, విద్యార్థులు, చిన్నారులు, గాలిపటాలను, భవనాలపై విద్యుత్ వైర్ల క్రింద, గాలిపటాలు ఎగర వెయ్యకూడదని, అలాగే పరిగెత్తుతూ, గాలిపటాలను తీయడానికి వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోకూడదన్నారు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమీపంలో, గాలిపటాలను ఎగరవేయకుండా జాగ్రత్త వహించాలన్నారు, అంతేగాక చిన్నారులు ఎగరవేసి తెగిపోయిన గాలిపటాల వెనకాల పరిగెత్తకూడదని, ఆయన గ్రామస్తులకు చిన్నారులకు విజ్ఞప్తి చేశారు, గాలిపటాలను, ఎగరవేసే క్రమంలో,తల్లిదండ్రులు సైతం పర్యవేక్షణ చేయాలని, ఆయన సూచించారు.....

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన మల్లారం కుర్రాడు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన సంఘం సమీత్ రెడ్డి ఈ నెలలో నిర్వహించిన గూగుల్ డెవలపర్స్ ఏజెంట్ డాన్లో 36 గంటల పాటు నిద్ర లేకుండా నిరంతరంగా పనిచేసి, కొత్త తరహా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) ఏజెంట్ చేసి మొత్తం ఆరు కొత్త రూపొందించారు. ఈ అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా ఆయనకు వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డు సర్టిఫికెట్ మరియు అధికారిక మెడల్ అందాయి. ఈ సందర్భంగా సమిత్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లి, తండ్రి అర్పిత, వీరారెడ్డి ప్రోత్సాహం లేకుండా ఈ విజయం సాధ్యం కాదని తెలిపారు. ఈ ఘనత మల్లారం గ్రామానికి మరియు వేములవాడ రూరల్ మండలానికి, నియోజకవర్గానికి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా సంఘం సమిత్ రెడ్డిని వేములవాడ రూరల్ బీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, ఉపాధ్యక్షులు అత్తిని ఎలా గౌడ్, జిల్లా ఎస్సీ కన్వీనర్ ఎడపల్లి అనిల్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఆదిల్ పాషా, సోషల్ మీడియా కన్వీనర్ చిలుక ప్రభాకర్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నేపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కన్నేపల్లి గ్రామ సర్పంచ్ చుంచు నగేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆడపడుచులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ పోటీలో గెలిచిన వారికి మొదటి బహుమతి,రెండవ బహుమతి అందించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...నన్ను సర్పంచ్ గా గెలిపించేందుకు మొదటిసారి గా పండుగ రావడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పండుగకు మా గ్రామంలో ప్రజల కోరిక మేరకు అందరికీ, చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ,గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేద్దామని అనుకుంటున్నాను,గ్రామంలోని సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. తక్షణమే స్పందించి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ నెంబర్ గ్రామ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్లూర్ సర్పంచ్ పరు శురాం, ఆధ్వర్యంలో క్రికెట్,టోర్నమెంట్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ సర్పంచ్ పరు శురాం, ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్, కాశీనాథ్, పాల్గొని పట్లూర్ అనుబంధ గ్రామమైన కటే పాడు తాండవక్కన గ్రౌండ్లో ట వర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,మొదటి బహుమతి 25000 వెయ్యిలు నగదు ఒకకప్పు రెండో బహుమతి 15000 వెయ్యిలు నగదు ఒక కప్పు ఇప్పటివరకు టోర్నమెంట్లో పాల్గొనడానికి అన్ని టీములు హాజరు కావడం జరిగింది గెలుపు ఓటమిసర్వసాధారణము కానీ యువత సమరస్యంగా సంతోషంగా ఆట పోటీల్లో పాల్గొని టోర్నమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మర్పల్లి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు రెండో రోజు కూడా అన్ని టీములు సామరస్యంగా సంతోషంగా ఆటలో పాల్గొంటున్నారని తెలిపారుఆటల్లో మంచి క్రమశిక్షణ పట్టుదల ఉండాలిముందు ముందు వారు మంచి విజయాలు ఆస్వాదిస్తారని పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు

# వేములవాడ గంగమ్మ తల్లి ఆలయానికి బ్రిడ్జి నిర్మాణానికి 80 లక్షల రూపాయల నిధులు మంజూరు

## .వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ, వేములవాడ పట్టణం, రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ఇప్పటికే 150 కోట్ల రూపాయలతో రాజన్న ఆలయ అభివృద్ధి, 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా రెండు కోట్ల 65 లక్షల రూపాయలతో బైపాస్ రోడ్డులో కొత్తగా సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు పట్టణంలోని అన్ని కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీల కోసం నాలుగు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఒక కోటి 40 లక్షల రూపాయలతో గుడి చెరువుల బోటింగ్ ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ భవన నిర్మాణం కోసం, బీసీ భవన్ నిర్మాణ కోసం, గిరిజనుల కోసం ఎస్ టి భవన్, క్రిస్టియన్ ల కోసం, ముస్లిం సోదరులకు పెండింగ్ లో ఉన్న షాదీ ఖానా భవనం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వేములవాడ పట్టణం, రాజన్న ఆలయ అభివృద్ధియే లక్ష్యం. త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో వేములవాడ పట్టణ ప్రజలు సంపూర్ణ ఆశీస్సులు మా ప్రభుత్వానికి అందించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు. వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డు మూలవాగులో గల గంగమ్మ తల్లి దేవాలయం కు బ్రిడ్జి నిర్మాణం లేకపోవడం వల్ల గతంలో మాట ఇచ్చాము, ఇప్పుడు అట్టి బ్రిడ్జి నిర్మాణం కోసం 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసామని తెలిపారు. ఫెడరల్ ప్రభుత్వం మనది. ఎన్నికలు రాగానే ప్రజలను తప్పుదోవ పట్టించే వారు ఉంటారు ప్రజల జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం గందరగోళ ప్రకటనలతో మోసపోవద్దని, వేములవాడ మున్సిపల్ లో ఓసారి బిఆర్ఎస్, మరోసారి బిజెపికి అవకాశం ఇచ్చిన ఏం అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. రెండేళ్ల లో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఒకసారి కాంగ్రెస్ పార్టీకి వేములవాడ మున్సిపల్ లో అవకాశాన్ని ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్, ముస్లిం కమిటీ అధ్యక్షుడు అక్రమ్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ నుంచి వచ్చేయండి

న్యూఢిల్లీ, జనవరి 15, (న్యూస్ పల్స్)ఇరాన్‌లో జరుగుతున్న నిరసనల వేళ, భారత ప్రభుత్వం తన పౌరులు ఇరాన్ వదిలి వెళ్లాలని మరో సలహా జారీ చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ తన అడ్వైజరీలో ఇరాన్‌లో ఉన్న విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారాలు, పర్యాటకులను వీలైనంత త్వరగా ఇరాన్ నుండి బయలుదేరాలని, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఇరాన్‌కు ప్రయాణాలు చేయవద్దని సూచించింది. గత 10 రోజుల్లో ఇరాన్ గురించి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసిన రెండవ అడ్వైజరీ నోట్ ఇది.విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇలా పేర్కొంది. 'ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా నిరసనలు లేదా ర్యాలీలు జరిగే ప్రాంతాలకు వెళ్ళకుండా ఉండాలి. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలి. ఏదైనా తాజా సమాచారం కోసం స్థానిక మీడియాను గమనించాలి. వార్తలు తెలుసుకోవాలని' సూచించింది. భారత పౌరులను వాణిజ్య విమానాలు, అక్కడ అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా సౌకర్యాల ద్వారా ఇరాన్ వదిలి వెళ్లాలని సలహా ఇచ్చారు.విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయులు తమ ప్రయాణ, ఇమ్మిగ్రేషన్ పత్రాలను, పాస్‌పోర్ట్‌లు, ఐడీలతో సహా సిద్ధంగా ఉంచుకోవాలని కోరింది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర సంప్రదింపుల హెల్ప్‌లైన్ నంబర్లను +989128109115; +989128109109; +989128109102; +989932179359 సంప్రదించాలని సూచించింది. ఏదైనా అవసరం అయితే ఈమెయిల్ ఇనీనిబి.బివప్రజీజీజీ ఎవజీ.ఇనీల.తిని ద్వారా సంప్రదించాలని సూచించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ మాట్లాడుతూ.. 'ఇరాన్‌లో ఉన్న, భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకోని భారతీయులు (ప్రబిబిజూబు://బిలిబి.ఎవజీవతీఱ.ఇనీఎ/తీవనవీవబటి/స్రువిఎవ) లింక్‌ను సందర్శించి నమోదు చేసుకోవాలి. ఈ లింక్ రాయబార కార్యాలయ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంది. ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడటం వల్ల ఏ భారతీయుడైనా నమోదు చేసుకోలేకపోతే, దేశంలోని వారి కుటుంబ సభ్యులు నమోదు చేసుకోవాలని' సూచించారు. ఇరాన్‌లో పలు ప్రాంతాల్లో హింసాత్మక నిరసనలు జరుగుతున్న సమయంలో, అమెరికా దేశం ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని బెదిరిస్తున్న సమయంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ సలహా జారీ చేసింది. జనవరి 13న ఒక రోజు ముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ ప్రజలను నిరసనలు కొనసాగించాలని సూచించారు. 'సహాయం మార్గంలో ఉంది' అంటే ఏమిటో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టం చేయలేదు.

# భీమన్న సన్నిధిలో ప్రముఖ సీరియల్ నటుడు హనుమాండ్ల ప్రణయ్.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం రోజున ప్రముఖ సీరియల్ నటుడు హనుమాండ్ల ప్రణయ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ సమ్మ క్కసారలమ్మ జాతరకు వెళ్లే ముందు వేములవాడలోని భీమేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. తాను ఇప్పటివరకు 16 పైగా సీరియల్ లో నటించినట్లు పేర్కొంటూ, భీమేశ్వర స్వామి ఆశీస్సులతో మరింత మంచి అవకాశాలు రావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# వినూత్న రీతిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం.

## రోడ్డు భద్రత పాటించే వారికి గులాబీ పూలు ఇస్తూ వారిని అభినందించిన వేములవాడ రూరల్ ఎస్సై.


**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** జాతీయ రోడ్డు భద్రత కార్యక్రమం:ఞూతీతీఅజవ ాశ్రీఅజవ అనే థీమ్ తో రోడ్డు భద్రత మీద ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశమని వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుంది అని తెలిపారు. వాహనదారులు ముఖ్యంగా అతివేగంగా వాహనాలు నడపకూడదని మద్యం సేవించి వాహనం నడపడం వల్ల మీకు మరియు ఎదుటి వారికి ప్రమాదం అని, మోటార్ సైకిళ్లు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించకపోవడం, కార్లు నడిపేవారు సీటు బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం అంటే కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి.






ట్రాఫిక్ నియమాలు విధిగా అందరు పాటించాలి అని సూచించారు.

# నా తోటి పాత్రికేయ మిత్రులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఈ నూతన సంవత్సరం 2026, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముఖ్యంగా మా ప్రజాబలం రిపోర్టర్స్ మిత్రులందరికీ ముఖ్యంగా మా ప్రజాబలం యొక్క సీఈవో డాక్టర్ ఆర్పల్లి వంజరి శ్రీనివాస్ సార్ కు , మరియు నా మండల పాత్రికేయ మిత్రులకు అలాగే ఆందోల్ నియోజకవర్గం మగ్దూం మోహిద్దీన్,కమిటీ పాత్రికేయు, నాతోటి మిత్రులకు, ఈ నూతన సం,2026,వ సంవత్సరలో వచ్చినటువంటి, సంక్రాంతి పండుగ సందర్భంగా, మీకందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు, ఈ సంవత్సరంలో భోగభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీ తోటి పాత్రికేయుడు ప్రజాబలం, పేపర్,అందోల్ కానిస్టెన్సీ రిపోర్టర్ మీ ప్రకాష్.

# వేములవాడలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా గోదా రంగనాయక స్వామి వారి కల్యాణోత్సవం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాల యం శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో బుధవారం రోజున సాయంత్రం 5: 45 నిమిషాలకు శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి కన్యాదాతలుగా రాచకుంట శ్రీ భాను క్రాంతి దంపతులు పాల్గొని మాంగళిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వేదొక్త పద్ధతిలో కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు ఆలయాన్ని మామిడి తోరణాలు, కొబ్బరి తోరణాలు, రంగురంగుల పూల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



# రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

## రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ వార్డులలో నివాసాలకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లను వేరే ప్రదేశాలకు మార్చేలా త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. అమృత్ పథకం క్రింద క్యాతనపల్లి మున్సిపాలిటీకి 40 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకంలో చేపట్టిన పనులు దాదాపు 50 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే మిగిలిన పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా శుద్ధమైన త్రాగునీటి అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో అందని రేషన్ కార్డులను ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి అందించడం జరిగిందని, ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రతినెల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల నుండి అర్హత గల లబ్ధిదారులకు పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల నగర అభివృద్ధి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, వీటితోపాటు డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ప్రజా ప్రయోజనాలకు అవసరమయ్యే పనులకు వినియోగిస్తామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 6 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద 87 లక్షల 58 వేల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం,21వ వార్డులో జెండా సమీపంలోని మెయిన్ రోడ్డులో 20 లక్షల రూపాయల నగరాభివృద్ధి నితులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, 17 వ వార్డులో రాజీవ్ చౌక్ వద్ద 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, కాలువల నిర్మాణం, 20 వ వార్డు శ్రీనివాస నగర్ - ప్రగతి నగర్ జంక్షన్ వద్ద 38 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం,21వ వార్డులో జెండా సమీపంలోని మెయిన్ రోడ్డులో 20 లక్షల రూపాయల నగరాభివృద్ధి నితులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, 17 వ వార్డులో రాజీవ్ చౌక్ వద్ద 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, కాలువల నిర్మాణం, 20 వ వార్డు శ్రీనివాస నగర్ - ప్రగతి నగర్ జంక్షన్ వద్ద 38 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.



# అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సదాశివపేట/సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగా సదాశివపేట పట్టణంలో అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సంగమేశ్వర ఆలయం నుండి మొదలై పేట పురవీధులలో గుండా అయ్యప్ప ఆలయం వరకు అట పాటలు, డప్పుల మేళాలు, భజనలతో ఊరేగింపు కొనసాగింది,ఈ ఊరేగింపులో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామస్మరణతో పట్టణాన్ని భక్తిమయంగా మార్చారు.

# జిల్లా వ్యాప్తంగా చైనా మంజా అమ్మకాలపై దాడులు

**చైనా మంజా వినియోగం నిషిద్ధం - వాడినా, అమ్మినా కఠిన చర్యలు.**

**సుఖసంతోషాల నడుమ పండగను జరుపుకోవాలి.**

**ఒకరి ఆనందం,మరికరికి విషాదం కాకూడదు.: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రజల ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ తెలియజేశారు,జిల్లా ఎస్పీ ఆదేశానుసారం బుధవారం నాడు జిల్లా వ్యాప్తంగా చైనా మంజా అమ్మకాలపై దాడులు నిర్వహించి, నిషేధిత చైనా మంజాను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు,చైనా మంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఎస్పీ పేర్కొన్నారు,నిబంధనలను ఉల్లంఘించి చైనా మంజాను వాడినా లేదా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు,జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లలను చైనా మంజా వినియోగానికి దూరంగా ఉండేలా ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ, చైనా మంజా వల్ల కలిగే ప్రమాదాల నుండి ప్రాణ భద్రతకు సహకరించాలని సూచించారు,జిల్లాలో ఎక్కడైనా నిషేధిత చైనా మంజా వినియోగించినట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# రేవంత్ పాలనలో మీడియా గొంతు నొక్కే ప్రయత్నం

**జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యంపై దాడి.**

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఒక కథనం ప్రసారం చేసిన కారణంగా జర్నలిస్టులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. రేవంత్ సర్కార్ పాలనలో మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు,ప్రజల సమస్యలను ప్రశ్నించిన జర్నలిస్టులపై కేసులు పెట్టి, అరెస్టులు చేయడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియాను భయపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.జర్నలిస్టులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాటాలు తప్పవని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరించారు.

# విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన - మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం** యువత ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని నాచారం ఎస్ఐ మైబెల్లి, ఎన్.డి.ఎఫ్ కన్వీనర్ నందికొండ శ్రీనివాస్ రెడ్డి, యాంటీ డగ్ ఫోరమ్ కన్వీనర్ మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి, పిలుపునిచ్చారు. నాచారం లోని మదర్సా సుఫ్ఫతుల్ ముస్లిమీన్ హాస్టల్‌లో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువతను మత్తు పదార్థాల ముప్పు నుంచి రక్షించి, ఆరోగ్యవంతమైన మరియు బాధ్యతాయుత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వాడకం వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణ, దేశ సేవ వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. గత డిసెంబర్ 31 మరియు జనవరి 6 తేదీల్లో నిర్వహించిన మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన ర్యాలీల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థులు, యువతకు సర్టిఫికెట్స్ సిడిఎస్ బిల్డింగ్‌లో ఘనంగా పంపిణీ చేశారు. మిగతా పాఠశాలలకు సంబంధించిన సర్టిఫికెట్ల పంపిణీ రాబోయే రోజుల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం పోలీస్ సిబ్బంది, గుంటుక కృష్ణా రెడ్డి,మామిడాల రాజా రెడ్డి, మొహమ్మద్ ఫసియుద్దీన్, నమిలికొండ సునీల్ రెడ్డి, జావీద్, వాలి, షెరీఫుద్దీన్, రేవంత్, ఎస్ఎస్ఎస్ యువసేన కిషోర్ రెడ్డి, కరుణాకర్, శ్రీధర్, స్నేహిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# పంచలింగల్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు అందించిన మెతుకు ఆనంద్

## పాన్సర్,యువ నాయకుడు శంకర్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో విజయవంతంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు అని పాన్సర్ కోహిర్ శంకర్ రెడ్డి తెలిపారు క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు మొదటి బహుమతి 21,111 మొదటి బహుమతి కట్టే పాడుతాండ కైవసం చేసుకుంది రెండో బహుమతి 11, 111 రూపాయలు మర్పల్లి టీం విజేతలకు అందించడం జరిగిందని తెలిపారు గెలుపు ఓటమి సర్వసాధారణం కానీ యువతలో లక్ష్యం పట్టుదల క్రమశిక్షణ ఉండాలని తెలిపారు మర్పల్లి మండలంలో రాజకీయంగా గాని విద్యావంతుల విషయంలో గాని క్రీడా రంగాల్లో గాని చాలా చురుగ్గా పట్టుదలతో క్రమశిక్షణగా యువత ముందంజలో ఉందని డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు కార్యక్రమంలో ప న్సర్ యువ నాయకుడు కోహిర్ శంకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బి మహేందర్, ముఖ్య అతిథులు డాక్టర్ మెతుకు ఆనంద్ శుభ ప్రద్ పటేల్ మాజీ జెడ్పిటిసి మధుకర్ మాజీ ఎంపిపి బట్టు రమేష్ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ సర్పంచ్ మండల అధ్యక్షులు పడమటి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పెద్దలు యువ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని యువ నాయకుడు కోహిర్ శంకర్ రెడ్డి తెలిపారు





# సంక్రాంతి పర్వదినం ప్రతి ఇంట్లో కొత్త వెలుగులు నింపాలి : కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం** :తెలుగువారి సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ‘మకర సంక్రాంతి’ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో సిరిసంపదలను, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. రైతు పండించిన పంట చేతికి వచ్చే ఈ పర్వదినం, పల్లెల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని కోరారు.సంప్రదాయ గౌరవం, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను మన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ ప్రయాణాల్లో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని మరియు పర్యావరణహితమైన రంగులు, దారాలను (మాంజా నివారణ) ఉపయోగించాలని కోరారు.జిల్లాలోని రైతాంగం అంతా పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ అభివృద్ధి పథంలో సాగాలని ఆకాంక్షించారు.ःःఈ మకర సంక్రాంతి జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, ఆరోగ్యాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,అని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

# ప్రాణం తీసిన చైనా మంజా



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంక్రాంతి భోగి పండుగ రోజున చైనా మంజా వలన నిండు ప్రాణం బలి అయింది, వివరాలలోకి వెళితే సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాది గ్రామ సమీపంలో చైనీస్ మంజా గొంతుకు కోసుకుని వలస కూలీ ప్రాణాలు కోల్పోయాడు,బీహార్ రా(ష్టానికి చెందిన అద్వైక్ అనే యువకుడు ఫసల్వాది గ్రామానికి వలస కూలీగా వచ్చాడు, పోలీసుల కథనం ప్రకారం మృతుడు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పదునైన చైనీస్ మంజా ప్రమాదవశాత్తు అతని మెడలో చిక్కుకొని తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మరణించాడు,స్థానికుల నుండి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీ నిర్వహించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం పరీక్ష కోసం ఆసుపత్రికి తరలించారు. జిల్లా పోలీసుల యంత్రాంగం చైనా మంజాను వాడకాన్ని పూర్తిగా నిషేధించిన అక్రమ అమ్మకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, దీనివల్ల ఇటువంటి ప్రాణాంతక సంఘటనలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com